అనంతపురం/శ్రీ సత్యసాయి
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
మంగళవారం 16 మే 2023 పేజీలు : 04

# యువగళం పాదయాత్ర ప్రభుత్వంపై నిప్పురవ్వను రాజేసింది..!

**- సంఘీభావ పాదయాత్రలో 10 లక్షల మంది పాల్గొనడం చారిత్రాత్మక ఘట్టం - మళ్లీ ప్రజా ప్రభుత్వం వచ్చేవరకు యువగళం పాదయాత్ర ముందుకు సాగాలి**

**- యుగవళం సంఘీభావ పాదయాత్రలో ఎమ్మెల్యే, పీఏసీ ఛైర్మెన్ పయ్యావుల కేశవ్ - కూడేరు నుండి అరవకూరు మీదుగా 7 కిలోమీటర్లు కొనసాగిన పాదయాత్ర**

సంఘమేశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్, సంఘీభావ పాదయాత్ర నిర్వహించిన ఎమ్మెల్యే, పీఏసీ ఛైర్మెన్ పయ్యావుల కేశవ్, టీడీపీ నాయకులు, కార్యకర్తలు

**ఉరవకొండ, మే 15 ప్రభాతవార్త**

టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, యువ నాయకుడు నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర ప్రజల కష్టాలు, కన్నీళ్లను అడుగడు గునా అవగాహన చేసుకొంటూ వాటి మీద ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూ నిప్పుం ్వను రాజేసిందని ఉరవకొండ ఎమ్మెల్యే, పీఏసీఛైర్మెన్ పయ్యావుల కేశవ్ అన్నారు. యువగళం పాద యాత్ర 100 రోజులు పూర్తి చేసుకు న్న సందర ్భంగా టీడీపీ పిలుపుమేరకు సోమవారం ఆయన ఉరవకొండ నియోజకవర్గం లోని కూడేరుమండల కేంద్రంలోని ప్రసిద్ధ శ్రీ సంగమేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం అక్కడి నుండి పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలతో కలిసి అరవకూరు మీదుగా 7కిలోమీ టర్లమేర సంఘీభావ పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భం గా ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్ మీడియాతో మాట్లాడుతూ సంఘీభావ పాదయాత్రలో 175 నియోజకవర్గాల్లో 10లక్షల మంది పార్టీనాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొనడం ఆంధ్రప్రదేశ్ చరిత్రలో సరికొత్త అధ్యాయమ న్నారు. యువనేత నారా లోకేష్ పాద యాత్ర మొదలు పెట్టిన రోజు నుండి ప్రభుత్వం అణగ దొక్కే ప్రయత్నం చేసిందని అడు గడుగునా అడ్డంకు లు, ఆంక్షలు సృష్టించినా వాటిని అధిగమించి ముందుకు సాగు తోందన్నారు. యువగళం జనగళమై ప్రజాగళమై ప్రజల తిరుగుబాటుకు నాంది పలికిందని ప్రతి అడుగు బడుగుల కోసమే పడుతోందన్నారు. మైకులు లాగేసినా, స్టేజీలు పెట్టుకోనివ్వకపోయినా, రోడ్డు మీద మాట్లాడనివ్వక పోయినా, నిల్చున్న స్టూల్ లాగేసినా కూడా నారా లోకేష్ తాను నమ్మిన బాట తాత ఎన్టీఆర్ చెప్పిన సమాజమే దేవాల యం..ప్రజలే దేవుళ్ళు అన్నమాటను నమ్ముకొని ముందుకుసాగుతు న్నారన్నారు. యువగళం పాదయాత్ర టీడీపీ చరిత్రలో మైలురాయిగా నిలుస్తూ రాష్ట్ర చరిత్రలో ప్రభుత్వ పునాదులు పెకిలించిన దానిలో తొలి అడుగుగా నిలుస్తుందన్నారు. రాత్రికి రాత్రిఏదో జరిగిపోయిందంటూ చంద్ర బాబు ఆస్తులను అటాచ్ చేశారంటూ అభూత కల్పనలు, అసత్యాలు ప్రభు త్వం ప్రచారం చేసిందని ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్ విమర్శించా రు. కేవలం యువగళానికి వస్తున్న స్పందననువక్కదారి పట్టించడానికే ఈ ప్రయత్న మన్న ఆయన ప్రభుత్వఆశలు అడియాశలై సంఘీభావ పాదయాత్రలో లక్షలాది మంది పాల్గొ న్నారన్నారు. యువగళం పాదయాత్ర ప్రజా కంఠక ప్రభుత్వాన్ని కుప్పకూల్చి మళ్లీ ప్రజా ప్రభుత్వాన్ని నిలబెట్టేకు నేంతవరకు ముందుగు సాగుతుందని అన్నారు. సంఘీభావ పాదయాత్రలో శ్రీధర్ చౌదరి, రామచంద్ర, బ్రహ్మయ్య, మురళి, ప్రసాద్, భాస్కర్‌గౌడ్, ఎర్రి స్వామి, నారాయణ, జయరామ్, విజయభాస్కర్, మోపిడి గోవిందు, దేవినేని పురుషోత్తం, ప్యారం కేశవానంద, యర్రగు ంట్ల వెంకటేశులు, నూతేటి వెంకటేశ్వర్లు, చాబాల ఎర్రిస్వామి, వెంక టేశులు, ప్యాపిలి నాగేంద్ర, గిరిస్వా మి, మారయ్య, లోకేష్ గొర్తి రవి, తిప్పయ్య, మల్లి, రాము, సురేష్ తదితర్లు పాల్గొన్నారు.

మీడియాతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే, పీఏసీ ఛైర్మెన్ పయ్యావుల కేశవ్

# అరాచక పాలనకు చరమగీతం పాడదాం

**- నారా లోకేష్ యువ గళం పాదయాత్రకు సంఘీభావంగా రూరల్‌లో మాజీ మంత్రి పరిటాల సునీత పాదయాత్ర,**

**- భారీగా పాదయాత్రలో పాల్గొన్న పార్టీ శ్రేణులు,కార్యకర్తలు.**

అంజినేయస్వామి దేవాలయంలో పూజలు నిర్వహిస్తున్న మాజీ మంత్రి పరిటాల సునీత,నాయకులు

పాదయాత్ర చేస్తున్న దృశ్యం.

పాపంపేటలో మాట్లాడుతున్న మాజీ మంత్రి పరిటాల సునీత.

**అనంతపురం రూరల్,మే15ప్రభాతవార్త:**

అరాచక పాలనకు చరమగీతం పాడి వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని అధికారంలోకి తీసుకవద్దమని మాజీ మంత్రి పరిటాల సునీ త తెలిపారు. సోమవారం టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువ గళం పాదయాత్ర వంద రోజులు చేరుకున్న సంద ర్భంగా మాజీ మంత్రి పరిటాల సునీత అనంత రూరల్ మండలం చిన్నంపల్లి పంచాయితీ సజ్జలకాల్వ సమీపంలోని అంజినే యస్వామి దేవాలయంలో పూజలు నిర్వహించి,అక్కడే ఉన్న మసీదులో చెక్కర చదివించి పాదయాత్రను ప్రారంచించి అక్కడి నుంచి పాపంపేట వరకు దాదాపుగా ఎనిమిది కీలోమీటర్ల మేర పార్టీ శ్రేణులతో కలసి పాదయాత్ర చేశారు. సైకో పోవాలి,సైకిల్ రావాలి అంటూ కార్యకర్తలు నినాదాల మధ్య పాదయాత్ర ఉత్సహంగా పాగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్రం లోను, రాప్తాడు నియోజకవర్గంలోను ఆరాచక పాలన సాగుతోందనిఈ ప్రభుత్వం వచ్చిన తరువాత రాష్ట్రంలో అన్ని వ్యవస్థలను నాశనం చేయడం జరిగిందన్నారు. ఒక్క చాన్స్ అన్ని ప్రజలు వైకాపాకు అవకాశం ఇస్తే అధిక పన్నులతో ప్రజల నడ్డి విరుస్తున్నారని, కావున ఈ ఆరాచక పాలనకు చరమగీతం పాడాలని ఆమె ప్రజలను కోరారు.ప్రతిపక్ష పార్టీలను అణగదొక్కడం కోసం ప్రతి చిన్న విషయానికి కేసులతో వేధించడం,బెదిరించడం జరుగుతుం దన్నారు.రాప్తాడు నియోజకవర్గంలో తోపుదుర్తి బ్రదర్స్ ఆరాచకలు రోజురోజుకు పెరిగి పోతున్నాయని వారి అరాచకలకు ప్రజలందరు భాదపడడం జరుగుతుందని వారికి బుద్ధిచెప్పడానికి ప్రజలందరు సిద్ధంగా ఉన్నారన్నారు. పేద,బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి ఒక్క తెలుగుదేశం ప్రభుత్వంతోనే సాధ్యమవుతుందని దీనిని ప్రజలందరు గమణించాల న్నారు.2024 ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ జెండాను రాప్తాడు నియోజకవర్గంలో మళ్ళీ ఎగారవేసి నారా చంద్రబాబునాయుడు సిఎం అవుతారన్నారు. పాదయాత్ర పాపంపేటకు చేరుకుని అక్కడే ఉన్న రామాలయంలో పూజలు నిర్వహించి పాదయాత్రను ముగించారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు,మండల కన్వీనర్లు,మాజీ జెడ్పిటిసిలు,మాజీ ఎంపిపిలు,మాజీ మండల కన్వీనర్లు,మాజీ సర్పంచులు,మాజీ ఎంపిటిసిలు, వివిధ అనుబంధ సంఘాల అధ్యక్షులు,గ్రామ కమిటీ అధ్యక్షులు, మహిళా నాయకురాలు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ముగిసిన రాష్ట్రస్థాయి క్రీడా పోటీలు

**- రాష్ట్రస్థాయి బేస్ బాల్ క్రీడా పోటీల్లో ప్రతిభ బాలురలో కర్నూలు, బాలికల్లో విజయనగరం జిల్లాలకు ప్రథమ బహుమతులు**

రాష్ట్రస్థాయి బేస్ బాల్ క్రీడా పోటీల్లో విజేతలుగా నిలిచిన బాలుర, బాలికల జట్లు ఇవే..

**అనంతపురం, మే 15 ప్రభాతవార్త బ్యూరో**

అనంతపురం నగరంలోని ఆర్ట్స్ కళాశాల మైదానంలో గత మూడు రోజులుగా ఉత్సాహ బరితంగా సాగిన రాష్ట్రస్థాయి బేస్‌బాల్ క్రీడా పోటీలు సోమవారం సాయంత్రం ముగిశాయి. 5వ సీనియర్ ఇంటర్ డిస్ట్రిక్ట్ రాష్ట్రస్థాయి బేస్ బాల్ క్రీడా పోటీల్లో ఆంధ్రప్రదేశ్‌లోని వివిధ జిల్లాల బాలురు, బాలికల జట్లు పాల్గొన్నాయి. ఈపోటీలను నిర్వహ కులు ఉత్సాహ భరితంగా నిర్వహిం చారు. రాష్ట్రస్థాయి 5వ ఇంటర్ డిస్ట్రిక్ట్ బేస్‌బాల్ పోటీల్లో బాలుర విభాగంలో మొదటి స్థానం కర్నూ లు, 2వ స్థానం శ్రీకాకుళం, 3వ స్థానంలో ప్రకాశం జిల్లా జట్లు విజే తలుగా నిలిచారు. బాలికల విభా గంలో మొదటి స్థానం విజయన గరం, రెండో స్థానంలో ప్రకాశం, 3వ స్థానం చిత్తూరు జిల్లా జట్లు చేజిక్కించుకుని విజేతలుగా నిలిచా రు. ఈ నెల 13, 14, 15 వరకు జరిగిన రాష్ట్రస్థాయి క్రీడా పోటీలకు ఆర్ట్స్ కాలేజీ మైదానం వేదికైంది. శ్రీకాకుళం, విజయనగరం, ప్రాంతా ల జట్లు కూడా ఈ పోటీల్లో పాల్గొన దం విశేషం. రాష్ట్రస్థాయి క్రీడా పోటీల ముగింపు కార్యక్రమంలో ముఖ్య అతిథిగా అనంతపురం కార్పో రేషన్ డిప్యూటీ మేయర్ కొగటం విజయభాస్కర్‌రెడ్డి, రాష్ట్ర యాదవ కార్పోరేషన్ చైర్మన్ హరీష్‌కుమార్ యాదవ్ తదితరులు పాల్గొని క్రీడాకారులకు బహుమతులు అంద జేసి వారిని ఉద్దేశించి మాట్లాడారు. బేస్‌బాల్ క్రీడాకారులు క్రీడా పోటీల్లో రాణించి రాష్ట్రానికి, దేశానికి మంచి పేరు తీసుకురావాలని, ఆకాంక్షించా రు. ఈ క్రీడాపోటీల్లో బాలికలు ఉత్సాహ బరితంగా ఆడి మహిళ శక్తి ఏంటో నిరూపించారని వక్తలు అభిప్రాయ పడ్డారు. కుటుంబంలో మహిళల పాత్ర ఎంతో ఉందని అదే విధంగా దేశానికి కూడా మంచి పేరు తీసుకొచ్చే విషయంలో మహిళలు కీలకంగా పని చేస్తున్నారని అందులో క్రీడాకారుల కృషి అభినందనీయమన్నారు. రాష్ట్రస్థాయి బేస్‌బాల్ క్రీడా పోటీలు పకడ్బందీగా నిర్వహించడంలో అనంతపురం జిల్లా బేస్‌బాల్ అసోషియేషన్ ముఖ్యులు ఎంతో శ్రమ పడ్డారని వారిని పేరుపేరునా వక్తలు అభినందించారు.

# స్పందనకు 283 అర్జీలు



స్పందన కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి

**అనంతపురం కలెక్టరేట్, మే 15 ప్రభాతవార్త**

జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన స్పందన కార్యక్రమంలో 283 అర్జీలు అందాయని జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి తెలిపారు. స్పందనలో వచ్చిన అర్జీలకు నిర్ణీత సమయంలోగా సంతృప్తికర సమాధానాలు ఇవ్వాలని జిల్లా ఉన్నతాధికారులను ఆదేశించారు. అర్జీల పరిష్కారంలో స్పందన విధి విధానాలను తప్పకుండా పాటించాలన్నారు. రెవెన్యూ భవన్‌లో నిర్వహించిన స్పందన కార్యక్రమానికి జాయింట్ కలెక్టర్ కేతన్‌గార్గ్, డిఆర్ఓ గాయత్రీదేవి, జెడ్‌పి సిఇఒ భాస్కర్‌రెడ్డి, అసెంట్ సిఇఒ కేశవనాయుడు, డ్వామా పిడి వేణుగోపాల్‌రెడ్డి, డిపిఒ ప్రభాకర్‌రావు, ఆర్డీఒ మధుసూదన్, ఇతర జిల్లా ఉన్నతాధికారులు, తదితరులు పాల్గొన్నారు.

అర్జీలు ఇస్తున్న బాధితులు

# పెండింగ్ లేకుండా స్పందన గ్రీవెన్స్ సమస్యలు పరిష్కరించండి

**-జిల్లా కలెక్టర్ పి.అరుణ్ బాబు**

స్పందన ఫిర్యాదులను స్వీకరిస్తున్న జిల్లా కలెక్టర్‌పి.అరుణ్‌బాబు

**పుట్టపర్తిరూరల్, మే 15, ప్రభాతవార్త**

స్పందన గ్రీవెన్స్‌ను పెండింగ్ లేకుండా గడువులోగా పరిష్కరించాలని శ్రీసత్య సాయి జిల్లా కలెక్టర్ పి.అరుణ్ బాబు సంబంధిత అధికారులను ఆదేశించారు. పుట్టపర్తిలోని కలెక్టరేట్ నందు సోమవారం నిర్వహించిన స్పందన గ్రీవెన్స్ నందు జిల్లా నలుమూలల నుండి విచ్చేసిన ప్రజలతో వివిద సమస్యలపై 171 అర్జీల ను జిల్లా కలెక్టర్‌తో పాటు సంయుక్త కలెక్ట ర్ టి.ఎస్.చేతన్, డిఆర్ఓ కొండయ్య, ఆర్‌డిఓ భాగర్యరేఖ వివిధ శాఖల అధికా రులతో కలసి స్వీకరించారు. అనంతరం కలెక్టర్ మాట్లా డుతూ, ప్రభుత్వం స్పందన, జగనన్నకు చెబుదాం కార్యక్రమాలను ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకుందని ఆయా శాఖల అధికారులు వేగవంతంగా వాటిని పరిష్క రించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య మంత్రి పేరు చేర్చడం వల్ల అధికారులపై మరింత బాధ్య త పెరిగిందని, 1902కు కాల్ చేసిప్రజలు తమ సమ స్యలు, సూచనలు తెలియజేయవచ్చన్నారు. రీఓపెన్ పిటిషన్లు 51 ఉన్నాయని, జిల్లా అధికారులు సీరియస్‌గా తీసుకొని నిత్యం ఓపెన్‌చేసిచూసి అర్జీదారుడితో మాట్లాడి పరిష్కరించాలని, ఇతరాత్ర ఉంటే అర్జీదారుడికి అర్థమ య్యే రీతిలో వివరించి పిటిషన్లు ఎప్పటికప్పుడు క్లోజ్ చేయాలన్నారు. అలాగే క్షేత్రస్థాయిలో తహశీల్దార్లు, ఆర్‌డిఓలు పిటిషన్లకు పరిష్కారం నాణ్యతగా అందించా లన్నారు. పిటిషన్లు ఏ రోజుకారోజు పరిష్కరించకుంటే పెండింగ్ సంఖ్య పెరిగిపోతుందని, హడావుడిగా కాకుండా జాగ్రత్తగా పరిష్కారం చూపాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఒ విజయ్‌కుమార్, హౌసింగ పిడి చంద్రమౌళి రెడ్డి, పిఆర్ఎస్ఇ గోపాల్ రెడ్డి, జిల్లా వ్యవసాయాధికారి సుబ్బారావు, డిఆర్‌డిఎ పిడి నరసయ్య, డిఎంహెచ్ఓ డా.ఎస్.వి.కృష్ణారెడ్డి, డిసిహెచ్ఎస్ డా.ఎం.తిప్పేంద్రనాయక్, డిఇఒ మీనాక్షి, డిసిఒ కృష్ణానాయక్, జిల్లా పరిశ్రమల అధికారి చాంద్‌బాషా, చేనేత జౌళి శాఖ ఎడి రమేష్, పట్టుపరిశ్రమ శాఖ జెడి పద్మమ్మ, ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఇ రషీద్‌ఖాన్, సర్వే అండ్ ల్యాండ రికార్డ్స్ ఎడి రామకృష్ణ, ఎపిఎంఐపి పిడి సుదర్శన్, బిసి వెల్ఫేర్ డిడి నిర్మల జ్యోతి, జిల్లా ఉద్యాన శాఖ అధికారి చంద్రశేఖర్, డిఎస్ఒ వంశీకృష్ణ, ఐసిడిఎస్‌పిడి లక్ష్మికుమారి, గ్రామ, వార్డు సచివాలయాల నోడల్ ఆఫీసర్ శివారెడ్డి, ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఇ రషీద్‌ఖాన్, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# బాధితులను పరామర్శించిన జిల్లా కలెక్టర్

**అనంతపురం, మే 15 ప్రభాతవార్త బ్యూరో**

తాడపత్రి పట్టణానికి దగ్గరలో కడప జిల్లాలోని కొండాపురం సమీపంలో చిత్రావతి బ్రిడ్జి వద్ద ఆదివారం ఘోర రోడ్డు ప్రమాదం జరిగిన విషయం తెలిసిందే. ఆ ప్రమాదంలో తీవ్ర గాయపడి అనంతపురంలోని సవీరా ఆసుపత్రిలో చికిత్సలో పొందుతున్న క్షతగాత్రును సోమవారం జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి పరామర్శించారు. ఈ సందర్భంగా ప్రమాదంలో గాయపడిన వారికి వైద్య చికిత్సలు వేగవంతం చేయాలని, ప్రభుత్వపరంగా అందించాల్సిన సేవలను అందిస్తామని జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రత్యేక వైద్య చికిత్సలు అందించాలని కలెక్టర్ డాక్టర్లను కోరారు. ప్రమాదంలో మరణించిన వారి కుటుంబానికి ప్రభుత్వం రూ. 5 లక్షలు చొప్పున పరిహారం ప్రకటించిందని కలెక్టర్ ఎం.గౌతమి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. తీవ్రంగా గాయపడిన వారికి రూ. 2 లక్షలు చెల్లించనున్నామని తెలిపారు.

ఆసుపత్రిలో రోగులు పరామర్శిస్తున్న దృశ్యాలు

02ATP27_02ATP27.qxd 15-05-2023 PM 11:02 Page 1



## భవిష్యత్తుకు భరోసా లోకేష్ యువగళం
### - కాలవ ఉద్ఘాటన

సంఘీభావ పాదయాత్ర దృశ్యం

**రాయదుర్గం,మే 15,ప్రభాతవార్త:** పాలకుల వైపల్యాలను ఎండగడుతూ. భవిష్యత్తుపై ప్రజలకు భరోసానిస్తూ సాగుతున్న టిడిపి యువనేత నారా లోకేష్ యువగళం పాదయాత్ర సమకాలిన రాజకీయాల్లో సరికొత్త ప్రభంజనాన్ని సృష్టిస్తోందని మాజి మంత్రి .టిడిపి పాలిట్ బ్యూరో సభ్యులు కాలవ శ్రీనివాసులు ఉద్ఘాటించారు.యువగళం పాదయాత్ర వంద రోజులకు చేరుకున్న సందర్భంగా రాయదుర్గం నియోజకవర్గంలో అయన వందలాది మందితో సోమవారం ఎడు కిలోమీటర్లు సంఘిభావ పాదయాత్ర నిర్వహించారు. ఈ యాత్ర గుమ్మఘట్ట మండలం 75 వీరాపురం నుండి రాయదుర్గం పట్టణంలోని ఎన్టీఆర్ విగ్రహం వరకు సాగింది.అక్కడే ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.అయన మాట్లాడుతూ అమెరికాలోని స్టాన్ ఫోర్డ్ యూనివర్సిటిలో చదువుకున్న లోకేష్ ఎర్రటి ఎండలో సామాన్యుల పక్షాన రాష్ట్ర భవిష్యత్తు కోసం వేలాది కిలోమీటర్లు పాదయాత్ర చేస్తుండడం అత్యంత సాహసోపేతమన్నారు.రాష్ట్ర వ్యాప్తంగా సోమవారం జరిగిన సంఘీభావ యాత్రల్లో లక్షలాది మంది తెలుగు దేశం కార్యకర్తలు,నందమూరి అభిమానులతో పాటు యువతీ,యువకులు భాగస్వాములయ్యారన్నారు.లోకేష్ పాదయాత్రలో అయా నియోజకవర్గాల ఎమ్మెల్యేల అవినీతి,అక్రమాలను సాక్షాదారాలతో బయట పెడుతండటంతో వైసీపీ నాయకులకు నిద్రపట్టడం లేదన్నారు.యువగళం ప్రజాబలమై,అవినీతి పాలనపై అంకుశమై ఉత్సాహంగా సాగుతుంది.ఈ రాష్ట్రానికి చంద్రబాబు పాలన మళ్ళి రావాలని,రాష్ట్ర భవిష్యత్తు బాగుపడాలని యువత సమరోత్సాహంతో కదం తొక్కుతున్నారు.ఎటువంటి లాభాపేక్ష లేకుండా,సమాజంతో పాటు రాష్ట్ర బాగుండాలనే ఉద్దేశంలోనే యువగళ పాదయాత్రలో ప్రధాన భూమిక పోషిస్తోందన్నారు.జగన్మోహన్ రెడ్డి స్వార్థ పూరిత నిర్ణయాలతో రాష్ట్రంలో అన్ని వ్యవస్థల్ని నిర్వీర్యం చేస్తున్నారు.రాష్ట్ర అభివృద్ధికి,భవిష్యత్తుకు సమాధి కట్టిన సైకో జగన్ రెడ్డిని తరిమి కొట్టేందుకు అన్ని వర్గాల ప్రజలు ఎదురు చూస్తున్నారన్నారు.జగన్ అనాలోచిత,దురహంకాల నిర్ణయాలు రాష్ట్ర భవిష్యత్తుకు గొడ్డలి పేట్టుగా మారాయన్నారు.అందుకే రాజకీయంగా వైసీపీని సమాధి చేయడానికి ప్రజలందరూ కంకణ బద్దులయ్యారన్నారు.రాయదుర్గం ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి అవినీతి,అక్రమాలు తారాస్థాయికి చేరాయని విమర్శించారు.కాపు విచ్చలవిడిగా దౌర్జన్యాలకు పాల్పడుతున్నారన్నారు.ఇటివల నియోజకవర్గ వైసీపీ నాయకులు పలువురు కాపు కుటుంబ దోపిడి,కమీషన్ల కక్కుర్తిని మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఎదుట ఏకరువు పేట్టినట్లు వార్తలోచ్చాయన్నారు.కాపు నేతృత్వంలో కర్ణాట మద్యం రాయదుర్గంలో ఏరులై పారుతుందన్నారు.వైసీపీ నాయకులు ముఠాలుగా ఏర్పడి విచ్చలవిడిగా రాష్ట్రన్ని దోచుకుంటున్నారన్నారు.వైసీపీ దోపిడీ దారుల కబంధ హస్తాల నుండి మన రాష్ట్రాన్నికి విముక్తి కల్పించడానికి ప్రజానీకం ముక్తకంఠంతో చంద్రబాబు నాయుడు పాలనను కోరుకుంటుందని ఈ సందర్భంగా కాలవ శ్రీనివాసులు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మాజి జిల్లా జడ్పిచైర్మన్ పూల నాగరాజు,మండల కన్వీనర్లు గిరిమల్లప్ప,పట్టణ అధ్యక్షులు పసుపులేటి నాగరాజు,హనుమంతు,హనుమంతరెడ్డి, బలరామి రెడ్డి, క్లస్టర్ ఇంచార్జ్ కాలవ సన్నన్న,సర్పంచ్ నాగరాజు,కెపిదోడ్డి నాగరాజు, కాదలురు మోహన్‌రెడ్డి,కౌన్సిలర్లు కురుబ ప్రశాంతి,బళ్లారి జ్యోతి,మాజి కౌన్సిలర్లు ముదిటళ్ల జ్యోతి,బండి భారతి,పోరళ్ల పురుసోత్తం,సుమలత, ఆనంద్ రాజ్,కేశవ రెడ్డి,పోట్ల రవి,ఎంపిటిపిలు గంగాధర్,మొండి మల్లికార్జున,కదిరంపల్లి సోము,బంగి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## పాదయాత్రకు సంఘీభావంగా బయల్దేరిన శెట్టూరు నేతలు

పాదయాత్ర సంఘీభావం తెలిపేందుకు బయల్దేరి వెళ్తున్న నాయకులు

**శెట్టూరు, మే 15 ప్రభాతవార్త :** తెలుగుదేశం పార్టీ యువ నేత నారా లోకేష్ యువగళం పాదయాత్ర నేటితో వంద రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా సంఘీభావ పాదయాత్ర కళ్యాణదుర్గం టిడిపి ఇన్‌చార్జ్ ఉమా మహేశ్వర్ నాయుడు పిలుపు మేరకు శెట్టూరు మండలంలోని అన్నిగ్రామాల నుంచి తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో బయల్దేరి వెళ్లి పాదయాత్రకు సంఘీభావం తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు, ఖాదర్‌వలి, బొజ్జప్ప, వీరభద్ర, బాబాకలందర్, వడ్డె శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## మా సమస్యలను పరిష్కరించండి
### - ఎమ్మార్పిఎస్ నేతలు

ఒక్కరోజు నిరాహార దీక్ష చేస్తున్న ఎమ్మార్పిఎస్ నేతలు

**శెట్టూరు, మే 15 ప్రభాతవార్త :** మండల కేంద్రంలో తహశీల్దారు కార్యాలయం వద్ద ఎమ్మార్పిఎస్ నాయకులు ఒక్కరోజు నిరాహార దీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవస్థాపక అధ్యక్షులు బ్రహ్మయ్య మాదిగ ఆదేశాల మేరకు ఎమ్మార్పిఎస్ రాష్ట్ర సీనియర్ నాయకులు చిన్నోళ్ల తిరుపాల్ మాదిగ, గుంతకల్లు భీమలింగమాదిగ, అనంతపురం జిల్లా ఎమ్మార్పిఎస్ కన్వీనర్ మెచ్చేరి జయప్రకాష్ మాదిగ, జిల్లా కోకన్వీనర్ సాకే గురుమూర్తి మాదిగ సూచనల మేరకు సోమవారం నిరాహార దీక్ష చేపట్టారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి నాయకులు మాట్లాడుతూ.. గుంటూరు నగరంలో జరిగిన రాష్ట్రస్థాయి సమావేశంలో తీసుకున్న నిర్ణయాలలో భాగంగా మాదిగల కొరకు ప్రత్యేకంగా స్మశానవాటికలు మండలంలో ప్రతి గ్రామంలో నిర్వహించాలని అలాగే మండలంలో ప్రతి గ్రామంలో నిర్వహించాలని అలాగే మండలంలో మాదిగల సమస్యలన్ని పరిష్కారం చేయాలని ఎమ్మార్పిఎస్ మండల కమిటీ తరపున డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పిఎస్ శెట్టూరు మండల అధ్యక్షులు వెట్టి తిప్పేస్వామి ఉపాధ్యక్షులు ఎర్రబోరేపల్లి మహేష్, అనుపల్లిబాబు, చెర్లోపల్లి బొమ్మలింగ, నాగభూషణ, కుందుర్పిమండల ఇన్‌చార్జ్ బి.కొత్తూరు కుమార్, కృష్ణాపురం మారుతి, దుర్గప్ప, కళ్యాణదుర్గం, చెర్లోపల్లి వెంకటేష్, బ్రహ్మసముద్రం వాసు, యాటకల్లు రామమూర్తి, కనుకూరు శివ, కంబదూరు మండల ఉపాధ్యక్షులు గుదేళ్లశంకర్, శెట్టూరు మండల అధ్యక్షులు వెట్టి తిప్పేస్వామి మండల ఉపాధ్యక్షులు ఎర్రబోరేపల్లి మహేష్, మండల గౌరవ అధ్యక్షులు అన్నంపల్లి మారన్న, అధికార ప్రతినిధి బాబు, శెట్టూరు నారాయణ, తాలూకా నాయకులు పిల్లలపల్లి అనిల్, కంబదూరు మండల అధ్యక్షులు గంపల రామాంజి, మండల ఉపాధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

## తిమ్మరాజుకు శుభాకాంక్షలు

టి.తిమ్మరాజుకు శుభాకాంక్షలు తెలియజేస్తున్న దృశ్యం

**శెట్టూరు, మే 15 ప్రభాతవార్త :** నిన్నటి రోజు మంత్రి ఉషాశ్రీ చరణ్ ఆధ్వర్యంలో మార్కెట్ యార్డు చైర్మన్‌గా ప్రమాణ స్వీకారం చేసిన టి.తిమ్మరాజమ్మ (పోస్ట్ కిష్టు భార్య)కి శుభాకాంక్షలు తెలియజేసిన పెరుగుపాళ ఎయ పంచాయితీ తీన్మార్ సర్పంచు శెట్టూరు మండల జెసిఎస్'ఎస్ కన్వీనర్ పెరుగు తిమ్మరాజు, ఎంపిటిసి మూర్తి లక్ష్మక్క, పెరుగుపాళ్యం పంచాయితీ వైఎస్ఆర్ సిపి ముఖ్య నాయకులు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## సిఎంను కలిసిన మధుమతి దంపతులు

సిఎంకు పుష్పగుచ్ఛం అందచేస్తున్న మధుమతి

**హిందూపురం టౌన్, మే 15 ప్రభాతవార్త :** దివంగత వైకాపానేత చౌలూరు రామకృష్ణారెడ్డి సోదరి మధుమతి, నాగభూషణం రెడ్డిలు సోమవారం తాడేపల్లి లోని కాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. రామకృష్ణా రెడ్డి హత్య అనంతరం చోటుచేసుకున్న పరిణామాలు, హిందూపురం నియోజకవర్గం రాజకీయ పరిస్థితులపై మధుమతి సిఎం జగన్‌మోహన్‌రెడ్డికి వివరించినట్లు తెలిసింది.

## టిడిపి నాయకులు సంఘీభావయాత్ర

పాదయాత్ర చేస్తున్న టిడిపి నాయకులు

**హిందూపురం, మే 15 ప్రభాతవార్త :** తెలుగుదేశంపార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర సోమవారంకు వంద రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా హిందూపురం తెలుగుదేశంపార్టీ నాయకులు హిందూపురం రూరల్ బసవనపల్లి శివాలయం నుండి పట్టణంలోని ఆర్‌అండ్‌బి అతిథిగృహం వరకు పాదయాత్రతో సంఘీభావం తెలిపారు. నారాలోకేష్ యువగళంపాదయాత్రకు మంచి స్పందన వస్తోందని ప్రజా సమస్యలు తెలుసుకుంటూ ప్రభుత్వ వైఫల్యాలు ఎండగడుతూ లోకేష్ పాదయాత్ర విజయవంతం సాగుతోందని వారుతెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్‌మాజీచైర్మన్ అనిల్‌కుమార్, అంబికా లక్ష్మినారాయణ, కొల్లకుంట అంజనప్ప, డిఇ రమేష్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రైతుల సమస్యల పరిష్కారానికి కృషి చేయండి

రామకృష్ణతో చర్చిస్తున్న ఉదయ్

**హిందూపురం టౌన్, మే 15 ప్రభాతవార్త :** రాష్ట్రంలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణను లైఫ్‌వరల్డ్ చారిటబుల్‌ట్రస్ట్ నిర్వాహకుడు ఉదయ్‌కుమార్ కోరారు. సిపిఐ నేత రామకృష్ణ సోమవారం లేపాక్షికి వచ్చిన సందర్భంగా ఉదయ్‌కుమార్, తదితరులు ఆయనకు కలిసి సమస్యలు వివరించారు. హంద్రీనీవా సుజల స్రవంతి పథకం కింద ప్రతి ఊరికి నీరు ఇచ్చేందుకు తవ్విన కాలువలు పూడిపోతున్నాయని హంద్రీనీవా పథకం కింద పూర్తిస్థాయిలో నీరు కూడా అందలేదని అదేవిధంగా రైతులు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు.

## ప్రతిభా పురస్కారాలకు దరఖాస్తు చేసుకోండి

**హిందూపురం టౌన్, మే 15 ప్రభాతవార్త**

సత్యసాయి జిల్లాలోని 10వతరగతి, ఇంటర్ పూర్తి చేసుకున్న వాల్మీకి బోయ విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలకు దరఖాస్తు చేసుకోవాలని వాల్మీకి ఉద్యోగుల సంఘం నాయకులు కోరారు. ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో చదువుతున్న వాల్మీకి విద్యార్థులు ఈ నెల 23వతేదీలోపు తమ పేర్లు నమోదు చేసుకోవాలన్నారు. మరిన్ని వివరాలకు 9441665692, 7780583140, 9440243109, 9441665182కు సంప్రదించాలని వారు కోరారు. ఎంపికైన విద్యార్థులకు ఈ నెల 17న పుట్టపర్తిలో ప్రతిభా పురస్కారాలు అందచేయడం జరుగుతుందన్నారు.

## 26వవార్డులో గడపగడపకు మన ప్రభుత్వం

సమస్యలు తెలుసుకుంటున్న ఎంఎల్‌సి

**హిందూపురం, మే 15 ప్రభాతవార్త :** పట్టణంలోని 26వవార్డులో ఎంఎల్‌సి ఇక్బాల్ సోమవారం గడపగడపకు మన ప్రభుత్వం కార్య క్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన వార్డులో పర్యటిస్తూ ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఎంఎల్‌సి దృష్టికి వచ్చిన సమస్యలను పరిష్కరించాలని ఆయన అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్‌చైర్‌పర్సన్ ఇంద్రజ, వైస్‌చైర్మన్ జబీవుల్లా, కమీషనర్ ప్రమోద్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## యానిమేటర్ నరసింహారెడ్డిపై హత్యాయత్నం

నరసింహారెడ్డి ముఖంపై దాడి చేసిన దృశ్యం

**చిలమత్తూరు, మే 15 ప్రభాతవార్త :** మండలంలోని లాలేపల్లిలోని ఐకెపి కార్యాలయంలో యానిమేటర్‌గా పనిచేస్తున్న నరసింహారెడ్డిపై హత్యాయత్నం జరిగింది. ఆదివారం రాత్రి కర్నాటక రాష్ట్రం బాగేపల్లి నుండి స్వగ్రామానికి తిరిగి వెళుతుండగా లాలేపల్లి క్రాస్ వద్ద దుండగులు కాపుకాచి కారం చల్లి వేటకొడవళ్లతో ముఖంపై దాడి చేశారు. స్థానికులు గమనించి బెంగుళూరు విక్టోరియా ఆసుపత్రికి తరలించారు. రెండు కళ్లు పూర్తిగా కనిపించని స్థితిలో వున్నట్లు సమాచారం. జరిగిన సంఘటనపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ శ్రీనివాసులు తెలిపారు.

## రైతు భరోసా అర్హుల జాబితా ప్రదర్శన

రైతు భరోసా జాబితా ప్రదర్శిస్తున్న దృశ్యం

**లేపాక్షి, మే 15 ప్రభాతవార్త :** డాక్టర్ వైఎస్ఆర్ రైతు భరోసా అర్హుల జాబితాను అన్ని ఆర్‌బికె కేంద్రాల్లో ప్రదర్శించడం జరిగిందని మండల వ్యవసాయాధికారి శ్రీలత తెలిపారు. మండల వ్యాప్తంగా అర్హుల జాబితా 7100 మంది రైతులు లబ్దిదారుల జాబితాలో నమోదు కావడం జరిగింది. మిగిలిపోయిన అర్హులైన రైతులు వుంటే ఈ నెల 18లోపు దరఖాస్తు చేసుకోవాలన్నారు. రైతులు ఆర్‌బికె సిబ్బందిని సంప్రదించి వారి పేర్లు నమోదు చేసుకోవాలని ఆమె తెలిపారు.

## పవిత్ర బంధం నిండు నూరేళ్ళు సాగాలి


వధూవరులకు శుభాఖాంక్షలు తెలుపుతున్న వాల్మీకి సంఘం అధ్యక్షులు, సభ్యులు

**డి.హిరేహాళ్ మే 15 ప్రభాతవార్త :** మీ పవిత్ర బంధం నిండు నూరేళ్ళు సాగాలని సుఖ సంతోషాలతో వందేళ్ళు వర్ధిల్లాలని రాయదుర్గం నియోజకవర్గం వాల్మీకి సంక్షేమ సేవా సమితి అధ్యక్షులు నాయకుల బండి క్రిష్టప్ప నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఆయన సోమవారం రాయదుర్గం పట్టణ సమీపంలోని పైతోటలో జరిగిన ముద్దుల పాలయ్య వారి పార్వతమ్మ, గోవిందరాజులు బ్రదర్స్ ఆహ్వానం మేరకు వివాహ వేడుకలకు ఆ సేవా సమితి కార్యదర్శి ఎన్.టి.సిద్దప్ప, ఉపాధ్యక్షులు మలకన్న, సభ్యులు, మిత్రులతో హాజరై దీవించారు. మూడుముళ్ళ ముడిపడిన మీ బందం ఎలాంటి పొరపచ్చలు లేకుండ మీ జీవిత ప్రయాణం సాఫీగా సాగిపోవాలని ఎలాంటి గొడవలకు తావివ్వ కండా ఒకరినొకరు అర్థం చేసుకుంటు ఉన్నత ప్రమాణాలతో జీవించాలని మనస్ఫూర్తిగా ఆ దేవుడిని కోరుకుంటున్నట్లు ఆయన నూతన వధూవరులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆ సేవా సమితి సభ్యులు సిద్దలింగప్ప, రైస్ తిమ్మప్ప, మాజీ కౌన్సిలర్ రామాంజనేయులు, నాయకుల బొమ్మన్న, నాయకుల వెంకటేశులు, మిత్రులు పైగేరి హమాలీ యూనియన్ అధ్యక్షులు గురుమాల్ కురబ శ్రీనివాసులు, గోవిందరెడ్డి హాజరయ్యారు.

## బాధిత రైతులను ఆదుకోవాలి


తహశిల్దారుకు వినతి పత్రం ఇస్తున్న సిపిఎం నాయకులు

**డి.హిరేహాళ్ మే 15 ప్రభాతవార్త :** ప్రకృతి కన్నెర్రతో భారీగా పంటలు నష్టపోయిన రైతులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని సిపీఎం నాయకులు డిమాండ్ చేస్తూ తహశిల్దారు బనవకుమార్‌కు వినతి పత్రం అందజేశారు. సోమవారం మండల సీపియం నాయకులు లోకేష్, మల్లికార్జున ఆధ్వర్యంలో ఆ పార్టీ నాయకులు డి.హిరేహాళ్ మండల రెవెన్యూ కార్యాలయం చేరుకుని తహశిల్దారును కలసి రైతుల బాధలు సమస్యలను వివరించి వినతిపత్రం అందించారు. గత ఖరీఫ్, ప్రస్తుత రబీ సీజన్‌లో భారీ వర్షాలు, వడగళ్ళతో కూడిన వర్షాలు కురవడంతో అన్ని రకాల ఉద్యాన, సాంప్రాదాయ పంటలు దెబ్బతినడంతో అన్నదాతలు కుదేలయ్యారని అధికారులు ఈ విషయం ప్రభుత్వం దృష్టికితీసుకెళ్ళి వెంటనేఎకరాకు రూ.10,000లుపంతున పంట నష్ట పరిహారం చెల్లించేలా చర్యలు తీసుకోవాలని వారు అందులో కోరారు. పంటలు నష్టపోయిన కౌలు రైతులకు కూడా పరిహారం అందేలా చూడాలని పంటల పెట్టుబడులకు చేసిన రుణబారంతో తనువు చాలిస్తున్న అన్నదాతల ఆత్మహత్యలను నివారించేందుకు అధికారులు చర్యలు చేపట్టాలని సిపిఎం నాయకులు తహశిల్దారును కోరారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు జి.నాగరాజు, జి.వెంకటేష్, బి.శంకరప్ప, హెచ్.వన్నూరుస్వామి, రైతులు వన్నూరప్ప, రామరెడ్డి, నాగరాజు, వెంకటేష్ పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణకై ప్రతిఒక్కరు మొక్కలు నాటండి ఫారెస్ట్ అధికారులు

మొక్కలు నాటుతున్న నాయకులు, అధికారులు

**బ్రహ్మసముద్రం మే 15 ప్రభాతవార్త, :** పర్యావరణ పరిరక్షణకై ప్రతిఒక్కరు మొక్కలు నాటాలని ఫారెస్ట్ అధికారులు అన్నారు.మండల కేంద్రంలోని చెత్తనుండి సంపద తయారీకేంద్రం, ఎంపిడీఓ కార్యాలయం వద్ద పారెస్ట్ అదికారులు పర్యావరణ పరిరక్షణ కార్యక్రమంలో భాగంగా ఎంపిపి కంభం చంద్రశేకర్‌రెడ్డి,కన్వినర్ బసవరాజు,సర్పంచ్ పూజ,ఎంపిడీఎ వెంకట్‌నాయుడు అదితరులు నాయకులు అధికారులతో మెక్కలు నాటించిన ఫారెస్ట్ అధికారి సుబ్రమణ్యం మొక్కలు నాటించారు

## పసుపుమయంగా తెలుగుతమ్ముళ్ల యువగళం సంఘీభావ పాదయాత్ర విజయవంతం

పట్లణంలో పాదయాత్రలోని దృశ్యం

**గుంతకల్లు, మే 15 ప్రభాతవార్త :** తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ బాబు చేపట్టిన " యువగళం " పాదయాత్ర 100రోజులు పూర్తి చేసుకున్న తీరుకు తెలుగుతమ్ముళ్ల సంఘీభావం తెలుపుతూ గుంతకల్లు పట్టణంలో పసుపుమయంగా జై తెలుగుదేశం అంటూ నినాదాలతో పాదయాత్ర చేపట్టారు. సోమవారం టిడిపి నియోజకవర్గం ఇన్‌చార్జ్ మాజీ ఎమ్మెల్యే ఆర్.జితేంద్రగౌడ్ పర్యవేక్షణలో పట్టణంలోని హజరత్ మస్తాన్‌వలి స్వామివారి దర్గా నుండి ప్రధాన రహదారుల మీదుగా పోర్టర్‌లైన్ దర్గా వరకు పాదయాత్రగా తెలుగుతమ్ముళ్లు, అభిమానులు పెద్దఎత్తున హాజరుతో సంభరాలుగా ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా యువనేత యువగళం సృష్టికర్త నారా లోకేష్‌బాబు చేపట్టిన పాదయాత్ర ప్రజాభిమానంతో విజయవంతంగా ముందుకు సాగాలని, రాబోవు ఎన్నికలలో టిడిపి విజయంతో ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబునాయుడు సారథ్యంలో తెలుగుదేశం ప్రభుత్వం ఏర్పడాలని కోరుతూ ఆయన ప్రథమంగా హజరత్ మస్తానయ్య దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. తదుపరి దాదాపు 3వేలకు పైగా విచ్చేసిన తెలుగుతమ్ముళ్లు, అభిమానులుతో పాటు వివిద శ్రేణులు సంయుక్తంగా దాదాపు 7కిలోమీటర్లు మేర పాదయాత్ర చేపట్టారు. సదరు కార్యక్రమంలో పలువురు గురువయ్యలుతో పాటు పులివేషధారణలతో కేరింతలుగా ఆంధ్రలో " సైకో పోవాలి... - బాబు రావాలి...", ఫంకా వద్దు.... సైకిల్ ముద్దు...", అంటూ రాష్ట్రంలో ప్రస్తుతం సంక్షోభంతో కూడిన పాలనగా సాగిస్తున్న వైకాపా నాయకత్వంను తరిమివేయాలని, రానున్న ఎన్నికలలో తెలుగుదేశం పార్టీని స్వాగతించి నారా చంద్రబాబు, లోకేష్‌బాబుల నాయకత్వం లోని ప్రభుత్వంతోనే ప్రజాసంక్షేమం సాధ్యమన్న సత్యాన్ని ప్రజలు గుర్తించాలని పిలుపునిస్తూ పాదయాత్రను పోర్టర్ లైన్ దర్గా వరకు సాగించారు. తదుపరి అక్కడ దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి భోజన వసతి కల్పించారు. ఈ కార్యక్రమంలో గుంతకల్లు,గుత్తి, పామిడి మండలాలకు చెందిన శ్రేణులు, కార్యకర్తలు (మహిళలు పెద్ద ఎత్తున హాజరు) తదితరులు పాల్గొన్నారు.

## ఆలయ భూసమస్యను పరిష్కరించాలని వినతి
### - కంబదూరు అంజనేయ స్వామి మాన్యం పై బిగుస్తున్న ఉచ్చు
### - ఆలయ భూమిపై సర్వే చేయాలని బీజేపీ నాయకులు డిమాండ్

తహశీల్దార్‌కు అర్జికుడు అర్జీ ఇస్తున్న దృశ్యం

**కంబదూరు,మే 15, ప్రభాతవార్త:** మండలం కేంద్రం లోని పురాతన అంజనేయ స్వామి మాన్యంపై రోజు కోజుకు ఉచ్చు బిగుస్తోంది. అన్యాక్రాంతం అయిన భూమిని తిరిగి ఆలయానికి ఇప్పించాలని ఆలయ అర్చకు డు నాగరాజు సోమవారం స్పందన కార్యక్రమంలో తహశీల్దార్ నాయజ్ అహ్మద్‌కు వినతి పత్రం సమర్పించారు. ప్రత్యేక సర్వే నిర్వహించి ఆల య భూమిని వెలికి తీయాలని బీజేపీ నాయకులు డిమాండ్ చేస్తున్నా రు.ఇప్పటికైన దేవాదాయ శాఖ అధికారులు మేల్కోని అన్యాక్రాంతం అయిన ఆలయభూమిని కాపాడేవిధంగా చర్యలుతీసు కొవాలని ప్రజలు కోరుచున్నారు.

## ప్రజా వ్యవస్థను నిర్వీర్యం చేసిన వైసీపీ
### - పాదయాత్ర స్పందన చూడలేకనే వైసీపీ విమర్శలు
### - టీడీపీ సీనియర్ నేతలు మాజీ ఎమ్మెల్యే ఉన్నం హణుమంతరాయ చౌదరి

సంఘీభావ ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

**కళ్యాణదుర్గం, మే 15 ప్రభాత వార్త :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వైసీపీ ప్రజా వ్యవస్థను నిర్వీర్యం చేసిందని టీడీపీ సీనియర్ నేతలు మాజీ ఎమ్మెల్యే ఉన్నం హనుమంత రాయ చౌదరి, రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి కరణం రామ్మోహన్ చౌదరి, మాజీ మార్కెట్ యార్డు చైర్మన్ చౌళం మల్లికార్జున ప్రభుత్వాన్ని విమర్శించారు. సోమవారం కళ్యాణదుర్గం మండలం పాపంపల్లి గ్రామంలో టీడీపీ సీనియర్ నేతల ఆధ్వర్యంలో నారా లోకేష్ యువగళం పాదయాత్ర 100 రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా కళ్యాణదుర్గం మండలం పాపంపల్లి నుంచి కళ్యాణదుర్గం తెలుగుదేశం పార్టీ కార్యాలయం దాకా భారీ ఎత్తున సంఘీభావ పాదయాత్ర కొనసాగించారు. దాదాపు ఈ పాదయాత్రకు 5వేల మంది ఉంటారని పార్టీ వర్గాలు చెబుతున్నారయి. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే ఉన్నం హనుమంతరాయ చౌదరి మాట్లాడుతూ.. ప్రజలను మభ్యపెట్టి పథకాలు తప్పా ప్రజలకు ఉపయోగపడే పథకాలు కాదని విమర్శించారు. టీడీపీ రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి కరణం రామ్మోహన్ చౌదరి మాట్లాడుతూ.. వైసీపీ ప్రభుత్వంలో రైతులు పూర్తిగా దగా పడ్డారని మండి పడ్డారు. రైతులకు కనీసం ఇన్‌పుట్ సబ్సిడి ఇవ్వకుండా రైతులను మోసం చేస్తోందన్నారు. మాజీ మార్కెట్‌యార్డు చైర్మన్ చౌళం మల్లికార్జున మాట్లాడుతూ.. ప్రజాభివృద్ధి జరగాలంటే టీడీపీ అధినేత చంద్రబాబు ముఖ్యమంత్రి కావాలన్నారు. నారా చంద్రబాబును ముఖ్యమంత్రిని చేసేందుకు ప్రజలు సిద్దంగా ఉన్నారన్నారు. టిడిపి యువ నేత మారుతి చౌదరి మాట్లాడుతూ.. కళ్యాణదుర్గం నియోజక వర్గంలో అవగాహన లేని రాష్ట్ర మంత్రి ఉండడంతో నియోజకవర్గంలో అభివృద్ధి జరగలేదన్నారు. అసలు శాఖలపై ఏ మాత్రం పట్టు లేకపోవడంతో అభివృద్ధి నీరు గారుతోందన్నారు. వైసీపీపై మేము చేస్తున్న యాత్రకాదు అని ప్రజలే స్వచ్ఛందంగా వచ్చి పాదయాత్రలో పాల్గొంటున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర రైతు సంఘం కార్యదర్శి అమిలినేని లక్ష్మి నారాయణ, జిల్లా ఉపాధ్యక్షులు వైపి రమేష్, మాజీ మార్కెట్‌యార్డు చైర్మన్ లు పావంపల్లి రామాంజినేయులు, మండల కన్వీనర్ గోళ్ల వెంకటేషులు, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, కంబదూరు కన్వీనర్‌శివన్న, పట్టణ కన్వీనర్ శర్మన్‌వలి, గోళ్ల సర్పంచు కవితా తదితరులు పాల్గొన్నారు.

## కోరంలేక ఆలస్యంగా సర్వసభ్యసమావేశం ప్రారంభం
### -సభ్యులు సమావేశంకు హజరుకాకపోవడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి -సభ్యులు గ్రామస్థాయిలో ప్రజలకు న్యాయంచేయలేక పోతున్నామన్న ఆవేదన

సమావేశంలో మాట్లాడుతున్న ఎంపిపి కంభం చంద్రశేకర్‌రెడ్డి

**బ్రహ్మసముద్రం మే 15 ప్రభాత వార్త, :** మండల కేంద్రంలోని ఎంపిడీఓ కార్యాలయంలో సాధారణ సర్వసభ్య సమావేశం నిర్వహించిన కార్యక్రమంకు సభ్యులు లేక కోరం లేదని అలస్యంగా ప్రారంభించారు.నిధులులేక గ్రామస్థాయిలో ప్రజలకు న్యాయంచేయలేక పోతున్నామన్న అవేదనతో సర్వసభ్యసమావేశంకు హాజరుకాలేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి.కోరంకోసం సభ్యులను ప్రత్యేక వాహనాలలో సమావేశంకు తీసుకొచ్చిన అనంతరం ఎం

03ATP15_03ATP15.qxd 15-05-2023 PM 11:43 Page 1



# రైతు సంక్షేమాన్ని గాలికి వదిలేసిన వైసీపీ ప్రభుత్వం

## - అతివృష్టి, అనావృష్టితో కుదేలవుతున్న రైతన్నలు : సిపిఐ జిల్లా కార్యదర్శి జాఫర్

## - జిల్లా కలెక్టరేట్ ఎదుట సిపిఐ, రైతు సంఘం నేతలు ధర్నా

అనంతపురం, మే 15 ప్రభాతవార్త బ్యూరో

జిల్లాలో 15 రోజులు ఏకధాటిగా కురిసిన భారీ వర్షాలు, వడగండ్ల వానలు, తుఫాన్ల తాకిడికి పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయని, రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం రైతు సంక్షేమాన్ని విస్మరించిందని సిపిఐ జిల్లా కార్యదర్శి జాఫర్ ఘాటుగా విమర్శించారు. ఈ మేరకు సోమవారం ఆ పార్టీ అనుబం ధం ఎపి రైతు సంఘం ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. రైతు సంఘం జిల్లా ప్రదాన కార్యదర్శి చిన్నప్ప యాదవ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి జాఫర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జాఫర్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఖరీఫ్ సీజన్ ప్రారంభమైనప్పటికీ రైతుకు రాయితీ సొమ్ము అందించలేని దుస్థితిలో వైసీపీ ప్రభుత్వం ఉందని ఎద్దేవా చేశారు. ఇది చాలదన్నట్టుగా ఇటీవల కురిసిన భారీ వర్షాలకు ఉద్యాన, వాణిజ్య, ఆహార పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయని దీంతో రైతులు లక్షల రూపాయలు నష్టపోయి ఆర్థికంగా చితికిపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. నష్టపోయిన రైతులను ఆదుకోవడంలో వైసీపీ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరి స్తోందని విమర్శించారు. ఉరవకొండ నియోజకవర్గ పరిధిలో తుంపర సేద్యాలకు ఉపయోగించే డ్రిప్ పరికరాలు నిరుపయో గంగా మారాయని, 4 ఏళ్లు గా 890 కోట్లు విలువ చేసే పరికరాలు మూలన పడ్డాయని ఏకరువు పెట్టారు. జిల్లాలో నష్టపోయిన రైతులను వైసిపి ప్రభుత్వం వెంటనే ఆదుకోకపోతే మిలిటెంట్ ఉద్యమాలకు వెనుకాడబోమని జాఫర్ హెచ్చరించారు. అనంతరం జిల్లా కలెక్టర్ గౌతమికి వినతి పత్రం అం దజేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు వన్నారెడ్డి, రాప్తాడు నియోజకవర్గం సిపిఐ కార్యదర్శి రామకృష్ణ, శింగనమల, ఎఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి సంతోష్‌కుమార్, ఎఐటియుసి జిల్లా అధ్యక్షుడు రాజేష్‌గౌడ్, సిపిఐ పుట్లూరు కార్యదర్శి పెద్ద య్య, నగర సహాయ కార్యదర్శి అల్లిపీర, రాప్తాడు కార్యదర్శి రమేష్, బికెఎస్ కార్య దర్శి మర్రిస్వామి, రాప్తాడు సహాయ కార్యదర్శి శ్రీకాంత్, ఎఐటియుసి నగర అధ్యక్షుడు కృష్ణుడు, రైతు సంఘం నాయకులు రాము, చలపతి, నగేష్, ఎర్రిపోతన్న, చిత్రమే రామాంజినేయులు, ఈశ్వరయ్య తదితరులు పాల్గొన్నారు.

నిరసన తెలియజేస్తున్న సిపిఐ నేతలు

# ముందస్తు అడ్మిషన్లు, అనుమతులు లేకుండా నడుపుతున్న పాఠశాలలను సీజ్ చేయాలి - ఎస్ఎఫ్ఐ నాయకులు

అనంతపురం న్యూటౌన్, మే 15 ప్రభాతవార్త

ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ముందస్తు అడ్మిషన్లు చేస్తూ అనుమతులు లేకుండా నడుపుతున్న విద ఆయ సంస్థలను సీజ్ చేయాలని ఐక్య విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు ఇ.కుళ్లాయిస్వామి, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఓ.పరమేష్, ఏఐఎస్బి జిల్లా కార్యదర్శి పృథ్వి, బిసి, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ విద్యార్థి సమైక్య రాష్ట్ర కార్యదర్శి సురేష్‌యాదవ్, ఏఐఎస్ఎ జిల్లా కార్యదర్శి అబ్దుల్ ఆలం మాట్లాడుతూ.. కరువు జిల్లాలో విద్యార్థుల తల్లి దండ్రులకు మాయమాటలు చెబుతూ ప్రభుత్వ నిబంధనలను ఏ మాత్రం పట్టించుకోకుండా కార్పోరేట్, ప్రైవేట్ విద్యా సంస్థలు ముందస్తు అడ్మిషన్లు చేస్తూ లక్షల రూపంలో ఫీజులు వసూలు చేస్తున్నారని మండి పడ్డారు. నారాయణ, చైతన్య ఎస్ఆర్ అనంత ఆర్ట్స్ ట్రెల్లిస్ మాంటిస్సోరి, రఘుసై నిక్, మణిపాల్ సంసిద్ తదితర పాఠశాలలు లక్షల రూపాయలు ఫీజులు వసూలు చేస్తున్నారన్నారు. కావున ఇటువంటి పాఠశాలలపై చర్యలు తీసుకో వాలని తెలిపారు. లేనిపక్షంలో ఐక్య విద్యార్థిల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్య మా లకు శ్రీకారం చుడతామని హెచ్చ రించారు. ఈ కార్యక్రమం లో ఏఐఎస్ఎఫ్ నగర కార్యదర్శి రమ ణయ్య ఆర్గనైజింగ్ కార్య దర్శి ఉమామహేష్ నాయకులు వంశీ, ఆనంద్ సమీర్, మనోహర్ ఆనం ద్ కుమార్ జగదీష్, మహేష్, ఎస్ఎఫ్ఐ నాయకులు ముస్తఫా, చంద్ర, రాజేష్, ఏఐఎస్బి నాయ కులు నాగార్జున, నరేష్, మారుతి, ధనుష్, బిసి ఎస్సీ, ఎస్టీ మైనార్టీ విద్యార్థి సమైక్య నాయకులు అభిరాజవర్ధన్, ఏఐఎస్ఏ నాయకులు రవికు మార్, ప్రతిభ భారతి, పవన్ కళ్యాణ్, మంజునాథ్, కేశవ, అమీన్ తదితరులు పాల్గొన్నారు.

నిరసన తెలియజేస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

# ప్రైవేట్ స్కూళ్లలో ఉచిత విద్యకు మారుమూల విద్యార్థులకు అన్యాయం

## - దూరం పేరుతో మొదటికే మోసం : సాకే హరి

అనంతపురం న్యూటౌన్, మే 15 ప్రభాతవార్త

ప్రైవేట్ స్కూళ్లలో ఉచిత విద్యకు అవకాశం కల్పించిన రాష్ట్ర ప్రభుత్వం మారుమూల ప్రాంత విద్యార్థులకు అన్యాయం చేస్తోందని ఎస్సీ, ఎస్టీ సంఘాల జేఏసి రాష్ట్ర అధ్యక్షులు సాకే హరి పేర్కొన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని స్పందన కార్యక్రమంలో కలెక్టర్ గౌతమిని, జేఏసి ఆధ్వర్యంలో కలసి దూర ప్రాంతా పేద విద్యార్థులకు న్యాయం చేయాలని కోరారు. అనంతరం సాకే హరి మాట్లాడుతూ.. కార్పోరేట్ విద్య పేద పిల్లలకు అందా లనే లక్ష్యంతో ప్రతి ప్రైవేట్ పాఠశాలలోను 25 శాతం ఉచిత విద్య ఇవ్వాలని జీఓ జారీ చేసిందన్నారు. 2023-24 సంవత్సరానికి 1వ తరగతి నుంచి 10వ తరగతి వరకు ఉచిత విద్య కోసం ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని పాఠశాల విద్యాశాఖ కమిషనర్ ప్రకటన ఇచ్చారన్నారు. అయితే పాఠశాలకు మూడు కిలోమీటర్లు దూరం వరకే ఆన్ లైన్ నమోదు జరుగుతోందని దూర ప్రాంతాల పేద పిల్లల పరిస్థితి ఏమిటని ప్రశ్నించారు. ప్రైవేట్ స్కూళ్లు పట్టణ, నగర ప్రాంతాల్లో ఉంటాయని మరీ గ్రామాలు మారుమూల ప్రాంతాల్లో విసిరినట్టుగా ఉంటాయి. అక్కడి పిల్లలు ఉచిత విద్యకు అనర్హులాని మండి పడ్డారు. ఇప్పటికే ఈ సమస్యతో విద్యార్థులు, తల్లి దండ్రులు ఆవేదనకు లోనవుతు న్నారని వాపోయారు. ఎస్సీ, ఎస్టీల సంక్షేమమంటేనే ఏదో ఒక తిరకాసు పెడుతున్నారని మండి పడ్డారు. ఉచిత విద్యకు నివాస ప్రాంతాలు కిలోమీటర్లు పరిమితి పెట్టడం సరికాదని అలాగే ఆన్‌లైన్ దరఖాస్తు సమయం నేటితో ముగుస్తోందని గడువు పెంచాలని కలెక్టర్‌ని కోరామన్నారు. కార్యక్రమంలో జేఏసి నాయకులు ఖాశిం, నాగ భూషణ, రేకుల కుంట రామాం జినేయులు, రామకృష్ణ, కొర్రపా డు నాగేంద్ర, ప్రతాప్ విద్యార్థుల తల్లి దండ్రులు సుబ్రహ్మణ్యం, నరసింహులు, గోవింద్ నాయక్, ఎర్రిస్వామి, లలితమ్మ, రమా దేవి పాల్గొన్నారు.

సమస్యలను వింటున్న కలెక్టర్ గౌతమి

# యువగళం సంఘీభావ యాత్రకు పెద్ద ఎత్తున తరలి వచ్చిన టీడీపీ నేతలు

శింగనమల, మే 15 ప్రభాతవార్త

టీడీపీ యువనేత నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర సోమవారానికి వందరోజులు పూర్తి అయిన సందర్భంగా ద్విసభ్య కమిటీ సభ్యులు ఆలం నరసనాయుడు ముంటిమడుగు కేశవరెడ్డి ఆధ్వర్యంలో నియోజకవర్గ పరిధిలోని నార్పల మండలం బి.పప్పూరు గ్రామం నుంచి గూగూడు కుళ్లాయిస్వామి వరకు యువగళం పాదయాత్ర 12 కిలోమీ టర్లు టిడిపి నాయకులు, కార్యకర్తలు హాజరై సంఘీభావం తెలిపారు. ఈ సంఘీభావ పాదయాత్రకు ముఖ్య అతిథిగా నియోజకవర్గ పరిశీల కులు ముక్తియార్ హాజరయ్యారు. ఈ పాదయాత్రకు అనంతపురం టీడీపీ అధికార ప్రతినిధి దేగల కృష్ణమూర్తి, టీడీపీ సీనియర్ నాయకులు గోరంట్ల మారుతి నాయుడు, మాజీ మార్కెట్‌యార్డు డైరెక్టర్ మాసుల్ చంద్రమోహన్, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు నాగరాజు, పెద్ద నాగముని, దండు విజయ్‌కుమార్, తరిమెల సర్పంచు రాజు, వెంక టరాముడు, నాగరాజు, దేగల శ్రీనివాసులు, లక్ష్మయ్య, బాలిరెడ్డి, ఓబయ్య, హరీష్, రవీంద్రనాథ్‌రెడ్డి, సుబ్బరాయుడు, కోయగూర పెద్దన్న, లోలూరు నారాయణస్వామి, శ్రీనివాస్‌నాయక్, సుదర్శన్, తరిమెల చిరంజీవి, ఎరి స్వామి, దాల్ వీరనారాయణ, ఫకృద్దీన్, పుల్లయ్య, రమేష్, సుధాకర్, రవి తదితరులు హాజరయ్యారు.

పాదయాత్రకు పెద్ద ఎత్తున తరలి వచ్చిన టిడిపి శ్రేణులు

సంఘీభావ పాదయాత్రలో ద్విసభ్య కమిటీ సభ్యులతో దేగల

# విద్యార్థుల సంఘాలు, డిప్యూటీ డీఈఓ పద్మశ్రీ ఎస్ఆర్ పాఠశాల సందర్శన

అనంతపురం న్యూటౌన్, మే 15 ప్రభాతవార్త

అనుమతులు లేకుండా నడుపుతున్న ఎస్ఆర్ పాఠశాలలో విద్యార్థులు అడ్మిషన్లు చేయరాదు. డిప్యూటీ డీఈఓ పద్మశ్రీ ఎస్ఆర్ పాఠశాల సందర్శనలో పేర్కొన్నారు. పాఠశాల అడ్మిషన్లు చేస్తూ పట్టుబడ్డ ఎస్ఆర్ విద్యా సంస్థల యాజమాన్యాలు 9, 10వ తరగతికి అనుమతులు లేకపోయినా అడ్మిషన్లు చేస్తూ విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్నారన్నారు. వీటితో పాటు రికార్డులు సైతం పట్టుబడ్డాయి. ఈ సందర్భంగా విద్యా సంస్థలపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ జిల్లా అధ్యక్షులు ఇ.కుళ్లా యిస్వామి, ఎ స్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి పరమేష్, బిసి ఎస్సీఎస్టీ మైనార్టీ విద్యార్థి సమైక్య రాష్ట్ర కార్యదర్శి సురేష్ యాదవ్, ఏఐ ఎస్బి జిల్లా కార్య దర్శి పృథ్వి, ఏఐఎస్ఏ జిల్లా కార్యదర్శి ఆలం డిఎస్ఎఫ్ నాయకులు హరికృష్ణ, ఏఐఎస్ఎఫ్ అనంతపురం నగర ఆర్గనైజింగ్ కార్యదర్శి ఉమా మహేష్, నాయకులు వంశీ సమీర్, మనోహర్ రవికుమార్ ప్రతిభ తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలను సందర్శిస్తున్న డిప్యూటీ డీఈఓ పద్మశ్రీ

# రాష్ట్ర స్థాయి పోటీల్లో అనంత క్రీడాకారుల ప్రతిభ

అనంతపురం న్యూటౌన్, మే 15 ప్రభాతవార్త

అనంతపురం జిల్లా నుంచి టెన్నిస్ బాల్ క్రికెట్ రాష్ట్రస్థాయి పోటీల్లో ప్రతిభ కనబర్చి జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక అయినట్లు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర టెన్నిస్ బాల్ క్రికెట్ అసోషియేషన్ ప్రధాన కార్యదర్శి శ్రీ రంభ ప్రసాద్ తెలి పారు. ఎంపిక అయిన క్రీడాకారులు, సంతోష, నిఖిల్, మోహన్‌కృష్ణ, హేమంత్, దివాకర్, గిరి వీరు ఎంపికైనట్లు అనంతపురం జిల్లా టెన్నిస్ బాల్ క్రికెట్ అసోషియేషన్ ప్రధాన కార్యదర్శి చందన, అన్వర్‌బాషా తెలిపారు. రాష్ట్రస్థాయి పోటీల నుంచి జాతీయ స్థా యికి టెన్నిస్ బాల్ క్రికెట్ పోటీలకు ఎంపిక అవ్వడంచాలా సంతోష కరమైన విషయం అని జిల్లా ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ.. క్రీడాకారులని అభినందించారు. ఎంపికైన వారు జాతీయ స్థాయిలో పాల్గొంటారని రాష్ట్ర టెన్నిస్ బాల్ క్రికెట్ ప్రధాన కార్యదర్శి తెలిపారు.

రాష్ట్రస్థాయి పోటీల్లో గెలుపొందిన క్రీడాకారులు

# రేపు డిఎస్సీ-98 గైర్హాజరు అభ్యర్థులకు కౌన్సిలింగ్

అనంతపురం న్యూటౌన్, మే 15 ప్రభాతవార్త

ఉమ్మడి అనంతపురం జిల్లాలో డిఎస్సి-1988 ఎంటిఎస్‌కు సంబంధించి 536 పోస్టులకుగాను మిగిలిపోయిన 58 పోస్టులను భర్తీ చేయుటకు మెరిట్ జాబితాలో ఉంది. గైర్హాజరైన 44 మంది అభ్యర్థులకు మాత్రమే ఈ నెల 17న జిల్లా విద్యాశాఖాధికారి వారి కార్యాలయము, అనంతపురంలో కౌన్సిలింగ్ నిర్వహించబడునని డిఇఓ యం.సాయిరామ్ ఒక ప్రకటనలో తెలిపారు. కావున మెరిట్ జాబితాలో ఉంది గైర్హాజరైన 44 మంది అభ్యర్థులు వారి విద్యార్హత పత్రములతో పై తెలిపిన తేదిన జిల్లా విద్యాశాఖాధికారి వారి కార్యాలము, అనంతపురంలో కౌన్సిలింగ్‌కు హాజరు కావలెనని తెలిజేశారు.

# అధిక వర్షాలు, భారీగాలు, వల్ల పంట నష్టపోయిన రైతులకు నష్ట పరిహారం చెల్లించాలి

## - ఆత్మహత్య చేసుకున్న రైతు కుటుంబాలకు పరిహారం చెల్లించాలి

## - సిపిఎం మండల అధ్యక్షులు పోతులయ్య

రాప్తాడు, మే 15 ప్రభాతవార్త

పంట నష్ట పరిహారం గత ఖరీఫ్, ప్రస్తుత రబి సీజన్లలో అధిక వర్షాలు, వడగండ్ల, భారీ గాలుల వల్ల పంటలు నష్టపోయిన రైతులందరికీ పంటల ఆధారంగా ఎకరాకు కనీసం రూ. 30వేలు నష్ట పరిహారం చెల్లించాలని సీపీఎం మండల కమిటీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో సోమవారం తహశీల్దార్ కార్యాలయం ముందు ఆందోళన చేసి డిమాండ్లతో కూడిన వినతి పత్రా న్ని తహశీల్దార్ నరసింహులుకి అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మార్చి నెలలో వీచిన భారీ గాలులు, వడగండ్ల వానల వల్ల పంటలు వేల హెక్టార్లలో వివిధ పంటలు నష్టపోయాయి. అరటి, టమోటా, బత్తాయి, దానిమ్మ, బొప్పాయి. వంటలు అసాధారణంగా దెబ్బతిన్నారు. మే నెలలో మరోసారి కురిసిన వర్షాల వల్ల చేతికి వచ్చిన అరటి, చీనీ, బత్తాయి పంటల తోపాటు పలు పంటలు పూర్తిగా నష్టపోయాయన్నారు. పై సమస్యల పరిస్కారానికి ప్రభుత్వం వెంటనే చర్యలు చేపట్టాలని, లేని పక్షంలో ఆందోళనలు మరింత ఉధృతం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు, కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.

వినతిపత్రం అందజేస్తున్న సిపిఎం నాయకులు

# అరాచక పాలనకు చరమగీతం పాడదాం

## - నారాలోకేష్ యువగళం పాదయాత్రకు సంఘీభావంగా అనంతలో పాదయాత్ర

## - భారీగా పాదయాత్రలో పాల్గొన్న పార్టీ శ్రేణులు, కార్యకర్తలు

అనంతపురం అర్బన్, మే 15 ప్రభాతవార్త

అరాచక పాలనకు చరమగీతం పాడదాం, తెలుగుదేశం ప్రభుత్వాన్ని వచ్చే ఎన్నికల్లో అధికారంలోకి తెద్దామని మాజీ శాసనసభ్యులు వైకుంఠం ప్రభాకర్ చౌదరి పేర్కొన్నారు. సోమవారం టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారాలోకేష్ యువగళం పాదయాత్ర వంద రోజుల మైలురాయి చేరుకున్న సందర్భాన్ని పురస్కరించుకుని మాజీ శాసనసభ్యులు వైకుంఠం ప్రభాకర్‌చౌదరి తపోవనం నుంచి నాగిరెడ్డిపల్లి వరకు ఏడు కిలోమీటర్ల పాదయాత్ర చేశారు. దారి పొడవునా ప్రజలు నీరాజనాలు పలికారు. సైకో పోవాలి.. సైకిల్ రావాలి అంటూ కార్యకర్తలు నినాదాల మధ్య పాదయాత్ర ఉత్సాహంగా సాగింది. ఈ సందర్భంగా మాజీ శాసనసభ్యులు వైకుంఠం ప్రభాకర్‌చౌదరి మాట్లాడుతూ..

రాష్ట్రంలో అరాచక పాలన సాగుతోందని, అ న్ని వ్యవస్థలను నాశనం చేశారని, ఒక్క ఛాన్స్ అని ప్రజలు అవకాశ: ఇస్తే అదిక పన్నులతో ప్రజల నడ్డి విరుస్తున్నారని, ఈ అరాచక పాలనకు చరమ గీతం పాడాలని పేర్కొన్నారు. ప్రతిపక్ష పార్టీలను అణగదొక్కాలని చూస్తున్నారని, ప్రతిచిన్న విషయానికి కేసులతో వేధఇంచడం బెదిరించడం జరుగు తోందన్నారు. పేద, బడుగు, బలహీన వర్గాల, అభ్యున్నతి ఒక్క తెలుగుదేశం ప్రభుత్వంతోనే సాధ్యమవుతుందని ప్రజలు గమనిచాలన్నారు. వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ జెండాను రెపరెపలాడించాలని ఈ సందర్భంగా ప్రజలకు పిలుపునిచ్చారు. తపోవనం, నారాయణపురం, ఇందిరమ్మ కాలనీ మీదుగా పాదయాత్ర నాగిరెడ్డి పల్లెకు చేరుకుంది. నాగిరెడ్డి పల్లెలో ఆంజినేయస్వామి గుడిలో పూజల అనంతరం పా దయాత్ర ముగించారు. కార్యక్రమంలో పార్టీ పరిశీ లకులు జంబాపురం రమణారెడ్డి, సీనియర్ నాయకులు గడ్డం, సుబ్రహ్మణ్యం, వీరాంజినేయులు, మాజీ డిప్యూటీ మేయర్ గంపన్న, మారుతికుమార్‌గౌడ్, డిష్ నాగరాజు, సరిపూటి రమణ, నారాయణస్వామి యాదవ్, కూచిహరి, రాయల్ రఘు, రాజారావు, సుధాకర్‌యాదవ్, బొమ్మినేని శివ, ముక్తియార్, నబిరసూల్, బంగి నాగ, దళవాయి వెంకట నారాయణ, తెలుగు మహిళలు స్వప్న, విజయశ్రీరెడ్డి, సంఘ తేజశ్విని, కృష్ణవేణి, వద్దే సరళ, జానకీ, వరలక్ష్మి, వెంకట లక్ష్మి, మాజీ కార్పోరేటర్లు, క్లస్టర్ ఇన్‌చార్జ్‌లు, యూనిట్ ఇన్‌చార్జ్‌లు తదితరులు పాల్గొన్నారు.

సంఘీభావ పాదయాత్ర నిర్వహిస్తున్న దృశ్యాలు

# సంఘీభావ పాదయాత్రకు తరలివెళ్ళిన తెదేపా నాయకులు

?ఆత్మకూరు, మే 15 ప్రభాతవార్త

నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర 100 రోజులు పూర్తి చేసుకున్నసందర్భంగా రాప్తాడు రూరల్ మండలంలో తెదేపా నాయకురాలు మాజీ మంత్రి పరిటాల సునీత చెపట్టిన సంఘీభావ పాదయాత్రకు ఆత్మకూరు మండల కన్వీనర్ శ్రీనివాసులు, హిందూపురం పార్లమెంట్ అధికార ప్రతినిధి శశాంక్ చౌదరి ఆధ్వ ర్యంలో సోమవారం తెదేపా నాయకులు, కార్యకర్తలు భారీగా తరలివె ళ్ళారు. మాజీ మంత్రి పరిటాల సునీత సజ్జలకాలువ అంజినేయస్వామి గుడి దగ్గర నుంచి పాపంపేట రామాలయం వరకు 8 కిలోమీటర్లు చేపట్టిన పాదయాత్రలో ఆత్మకూరు మండల తెదేపా నాయకులు, కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేపట్టారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు గోరిదిండ్ల అనిల్‌కుమార్ చౌదరి, ఎన్‌బికె ఫ్యాన్స్ అధ్యక్షులు పూల ఓబుళపతి, బోయ-వాల్మీకీ నియోజకవర్గ సాధికారిక కమిటీ అధ్యక్షులు కందుల ఓబుళపతి, మైనార్టీ అధికార ప్రతినిధి బాబా, గ్రామ కమిటీ అధ్యక్షులు బొమ్మయ్య, తెలుగు యువత అధ్యక్షులు అంకె అనంద్, నాయీబ్రహ్మణ సంఘం ప్రతినిధి ఆనంద్, అక్కల్ప, రామదాసు, అద్దెప్ప, వెంకటేసులు, చికన్‌వలీ, మహిళ నాయకరాలు చిన్నమ్మ, తదితరులు పాల్గొన్నారు.

పాదయాత్రకు సంఘీభావం తెలుపుతున్న ఆత్మకూరు తెదేపా నాయకులు

# ప్రజారోగ్యాల పరిరక్షణకు కృషి

పామిడి, మే 15 ప్రభాతవార్త

ప్రజారోగ్యాల పరిరక్షణకు కృషి చేస్తామని బిఎస్పీ జిల్లా ఉపాధ్యక్షులు వెంకటయ్య పేర్కొన్నారు. స్థానిక ధుర్గమ్మవీధిలోని ఆర్డీటి పాఠశాల నందు ప్రజలకు ఆరోగ్య సేవలను అందించటానికి బిఎస్పీ ఆధ్వర్యంలో కిమ్స్ సవేరా హాస్పటల్ వారి సౌజన్యంతో సోమవారం ఉచిత గుండె వైద్యశి భిరాన్ని నిర్వహించారు. ఈసంద ర్భంగా వెంకటయ్య మాట్లాడుతూ ఆరోగ్యమే మహాభాగ్యమని అందువల్ల ప్రతి ఒక్కరూ ఆరోగ్య పరీక్షలు చేయించుకుని తమ ఆరోగ్యాలను కాపాడుకో వాలని కోరారు. అనంతరం కిమ్స్ సవేరా హాస్పటల్ వైద్యులు డాక్టర్ నాగరాజు దాదాపు 85 మందికి వైద్యసేవలను అందించి అందులో 12 మందిని ఆపరే షన్లకు రెఫర్ చేశారు. ఈకార్యక్రమంలో బిఎస్పీ నాయకులు ఓబుళేసు, నారా యణమూర్తి, భరత్‌కుమార్, రాజశేఖర్, రామాంజనేయులు, బాలు, శేఖర్, సునీల్, రాకేష్, కిమ్స్ సవేరా హాస్పటల్ మేనేజర్ శ్రీనివాసులు, టెక్నీషియన్ రియా తదితరులు పాల్గొన్నారు.

రోగిని పరీక్షిస్తున్న డాక్టర్ నాగరాజు

# పర్యవరణ పరిరక్షణకు మా వంతు సహకారం అందిస్తాం

## - మాజీ సైనికుల సంఘం అధ్యక్షులు షేకన్న

అనంతపురం సిటీ, మే 15 ప్రభాతవార్త

పర్యవరణ పరిరక్షణకు మాజీ సైనికుల తరుపున తమ వంతు సహకారం అందిస్తామని డిఎఫ్ఓ చంద్రశేఖర్‌కు మాజీ సైనికులు హామీ ఇచ్చారు. డిఎఫ్ఓ చంద్రశేఖర్ సోమవారం నగరంలోని మాజీ సైనికుల కార్యాలయానికి వెళ్లి పర్యవరణ పరిరక్షణకై సంఘం సభ్య లకు భరోసా కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మాజీ సైనికుల ఆధ్వర్యంలో పర్యవరణ పరిరక్షణకై మొక్కల పెంపకానికి తమ సంఘం తరుపున కృషి చేస్తామని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా మొక్కల పెంపకంపై వారు ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో మాజీ సైనిక సంఘం గౌరవాధ్యక్షులు వికె.రంగారెడ్డి, జిల్లా అధ్యక్షులు షేకన్న, ప్రధాన కార్యదర్శి ఉమా మహేశ్వరరావు, ట్రెజరర్ తిమ్మారెడ్డినాయుడు, సంఘం నేతలు మణికుమార్, హుస్సేన్, రంగారెడ్డి, నబి రసూల్, ఇర్షాద్ అహ్మద్, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

: మొక్కల పెంపకంపై డిఎఫ్ఓతో చర్చిస్తున్న మాజీ సైనికులు

# అనంతపురంలో ఘనంగా శ్రీ చైతన్య ఉపాధ్యాయుల వార్షిక శిక్షణ సదస్సు

అనంతపురం న్యూటౌన్, మే 15 ప్రభాతవార్త

స్థానిక శ్రీనివాస్‌నగర్‌లోని బాలాజీ కళ్యాణ మండపంలో సోమవారం శ్రీ చైతన్య ఉపాధ్యాయుల వార్షిక శిక్షణ సదస్సు దిగ్విజయంగా నిర్వహిం చారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అనంతపురం జోన్ శ్రీ చైతన్య విద్యా సంస్థల ఏజిఎం సుబ్బారెడ్డి జ్యోతి ప్రజ్వలన చేసి, లాంఛనంగా శిక్షణ సదస్సును ప్రారంభించారు. అనంతరం సదస్సును ఉద్దేశించి ప్రసంగిస్తూ.. ఏషియాలోనే అతిపెద్ద విద్యా సంస్థల్లో ఉపాధ్యా యులకు ఇలాంటి వార్షిక శిక్షణా సదస్సులు నిర్వహజంచి, వారిని కార్యోన్ముఖులుగా తయారు చేయడం పరిపాటి అన్నారు. ఈ కార్యక్రమంలో స్టేట్ అకాడమిక్ కోఆర్డినేటర్ నారాయణ, ఉమ్మడి అనంతపురం జిల్లాల కోఆర్డినే టర్లు రాధాకృష్ణ, తిరుమలేష్, శ్రీనివాస్, ఉమ్మడి కర్నూలు జిల్లా కోఆర్డినే టర్స్ నాగేశ్వరరావు, గోవిందు, స్టేట్ సి.బ్యాచ్ కోఆర్డినేటర్లు నరేంద్ర, కేశవ్, 886 మంది ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల వార్షిక శిక్షణ సదస్సుప్రారంభిస్తున్న ఏజిఎం సుబ్బారెడ్డి

## ఆరంభమైన భౌతిక శాస్త్ర ఉపాధ్యాయులు వృత్యంతర శిక్షణా తరగతులు

అనంతపురం న్యూటౌన్, మే 15 ప్రభాతవార్త

2018 డిఎస్‌సి భౌతిక శాస్త్ర ఉపాధ్యాయుల వృత్యంతర శిక్షణ తరగతులు నేడు రాప్తాడు మోడల్ స్కూల్ నందు ప్రారంభమైనాయని జిల్లా విద్యాశాఖాధికారి ఎం.సాయిరామ్ ఒక పత్రికా ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా 2018 డిఎస్‌సిలో ఎన్నికైన భౌతిక శాస్త్ర ఉపాధ్యాయులకు నూతన సిలబస్, బోధనా పద్ధతులు, నూతన పాఠ్యపుస్తకాలు, ఉపాధ్యాయ వృత్తి లో మెలకువలు తదితర అంశాలపై 19వ తదేఇ వరకు సుమారు 88 మంది ఉపాధ్యాయులకు సంబంధిత రిసోర్స్ పర్సన్స్ శిక్షణను ఇస్తారని వారు తెలిపారు. కార్యక్రమంలో కోర్స్ కోఆర్డినేటర్ అనంతపురం డివిజన్ ఉప విద్యశాఖాధికారి పద్మప్రియ, అనంతపురం జిల్లా సైన్స్ అధికారి బాలమురళీ కృష్ణ, శిక్షకులు ఆనంద భాస్కర్‌రెడ్డి, వినీల్ శ్రీనివాస్, శివ నాగేశ్వర్‌రావ్, కళ్యాణ్‌కుమార్, సుబ్రహ్మణ్యం, రాష్ట్ర విద్యా పరిశోధన, శిక్షణ నుంచి వచ్చిన పరిశీలకులు, పాల్ హాజరయ్యారు.

# రైతులకు పంటనష్టపరిహారం చెల్లించాలని సిపియం నాయకులు ధర్నా

ఆత్మకూరు, మే 15 ప్రభాతవార్త

జిల్లాలో అధిక వర్షాలు, భారీ గాలులు, వడగండ్ల వర్షాల వలన పంట నష్టపోయిన రైతులకు నష్ట ఎరిహరం చెల్లించా లని, ఆత్మహత్య చేసుకున్న రైతు కుటుంబాలకు పరిహారం చెల్లించాలని కోరుతూ మండల డిప్యూటి తహశీల్దార్ వరప్రసాద్‌కు సిపియం పార్టీ నాయకులు సోమవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపియం మండల కార్యదర్శి శివశంకర ఆధ్వర్యంలో తహశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. సిపియం నాయకుడు శివశంకర్ మాట్లాడుతూ అకాల వర్షాలతో రైతులు తీవ్రంగా నష్టపోయిన ప్రభుత్వం నిమ్మకు నీరుత్తినట్లు వ్యవహరిస్తుందని మండిపడ్డారు. వెంటనే నష్

04ATP15_04ATP15.qxd 15-05-2023 PM 11:39 Page 1



## లోకేష్ పాదయాత్రతో జగన్‌లో వణుకు

**- రాష్ట్రంలో రాక్షస పాలన - మద్యపాన నిషేదాన్ని విస్మరించిన వైఎస్ జగన్ - సొంత బాబాయ్ హత్యకేసులో నింధితులను తప్పించే ప్రయత్నం - వచ్చే ఎన్నికల్లో టిడిపిదే అధికారం - పాదయాత్రలో టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ కందికుంట వెంకట ప్రసాద్**

పార్టీ నాయకులతో కలిసి పాదయాత్ర చేపడుతున్న కందికుంట

పాదయాత్రకు పెద్ద ఎత్తున హాజరైన కార్యకర్తలు, నాయకులు

కదిరి, మే 15 ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్రతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గుండెల్లో వణుకు పుట్టుకుందని టీడీపి నియోజకవర్గ ఇన్‌చార్జ్, మాజీ ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ తీవ్రస్థాయిలో ఆరోపించారు. నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర వందరోజులైన సందర్భంగా సోమవారం శ్రీమత్‌ఖాద్రి లక్ష్మినరసింహస్వామి ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాల అనంతరం మున్సిపాలిటీలో 7 కిలోమీటర్ల పాదయాత్రనుచేపట్టారు. పాదయాత్ర కొనసాగిస్తూ మసీదులో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఇక్బాల్‌రోడ్డు, ఎంజిరోడ్డు, జీమాన్ సర్కిల్, వలిసబ్‌రోడ్, టవర్‌క్లాక్, మున్సిపల్ ఆఫీస్, ఇందిరమ్మ సర్కిల్ మీదుగా, రాయలసీమ సర్కిల్, కాలేజ్ సర్కిల్ వరకు పాదయాత్ర కొనసాగించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ వ్యాప్తంగా తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున తరలి వచ్చి సంఘీభావం తెలిపారు. పాదయాత్ర నిర్వహిస్తున్న సమయంలో వివిధ వర్గాల నుంచి అనూహ్య స్పందన లభించింది. అనంతరం కందికుంట వెంకట ప్రసాద్ మీడియాతో మాట్లాడుతూ.. వైకాపా సర్కార్ అధికారం చేపట్టి నాలుగేళ్లు అవుతున్నా ఇచ్చిన హామీలను పూరిత స్థాయిలో విస్మరించారని ఆరోపణలు గుప్పించారు. భారత దేశ చరిత్రలో నారా లోకేష్ పాదయాత్ర చరిత్ర సృష్టించ బడుతోందని తెలిపారు. పాదయాత్ర గురించి హేళనగా మాట్లాడిన వైకాపా నాయకుల్లో భయం పట్టు కుందని తెలిపారు. యువగళం పాదయాత్ర 100 రోజులు పూర్తి అయిన సందర్భంగా లోకేష్‌కు సంఘీభావంగా 7 కిలోమీటర్లు పాదయాత్ర చేపట్టామన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ వర్గాల ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని సంఘీభావం తెలిపారన్నారు. రాష్ట్రంలో రాక్షస పాలన కొనసాగి స్తున్నారని దుయ్యబట్టారు. సొంత భాబాయ్ హత్యకు కదిరిలో గొడ్డెళ్లను కొనుగోలు చేయడం దౌర్భాగ్యమన్నారు. బాబాయ్ హత్య కేసులో నింధితుల ను తప్పించడంలో ఉన్న శ్రద్ధ ప్రజా సమస్యలను పరిష్కరి ంచడంలో పూర్తి స్థాయిలో విఫలమయ్యారన్నారు. కర్ణాటక ప్రజలు విజ్ఞతతో అవినీతిలో కూరుకుపోయిన ప్రభుత్వానికి గట్టిగా బుద్ధి చెప్పారని, ఆంధ్రప్ర దేశ్‌లో కూడా అదే పరిస్థితి పునరావృతం అవుతుందన్నారు. రాష్ట్రంలో ఇసుక, మద్యం మాఫియా విచ్చల విడిగా కొనసాగుతున్నా వైకాపా సర్కార్‌లో ఏ మాత్రం చలనం లేద న్నారు. హామీలను తుంగలో తొక్కి పబ్బం గడుపుతున్నారని మద్యపానం నిషేదం చేస్తామని పదేపదే ప్రగల్భాలు పలికిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్ నాలుగేళ్లు అవుతున్నా ఎందుకు ఆ హామీని విస్మరించారో తెలపాలని డిమాండ్ చేశారు. సొంత కంపెనీలను ఏర్పాటు చేసుకుని, ప్రజల ప్రణాలతో చెలగాటం ఆడుతు న్నారన్నారు. స్థానిక ప్రజా ప్రతినిధి అవినీతికి అడ్డు అదుపు లేదన్నారు. సొంత పార్టీ నాయకులు కబ్జా కు పాల్పడుతున్నా ప్రజా ప్రతినిధి ఏ మాత్రం పట్టించు కోలేదన్నారు. మట్టిమాఫియా దారులు నియోజక వర్గంలో చెలరేగి పోతున్నారని, కొండలను బొక్కేస్తున్నారని తెలిపారు. స్థానిక పోలీస్ అధికారిని అడ్డం పెట్టుకుని అధి కార పార్టీ నాయకులు మట్టిమా ఫియా చేస్తున్నారని విమర్శించారు. నల్లచెరు వులో గుట్టను మాయం చేశారని ఆరోపించారు. ఇలాంటి ప్రజా ప్రతినిధి గురించి తక్కువ మాట్లాడు కోవడం మం చిదన్నారు. రాష్ట్రంలో ప్రభుత్వానికి పలు మార్లు కోట్లు చివాట్లు పెడుతున్నా వైకాపాలో మాత్రం చలనం లేదన్నారు. వైకాపా పార్టీ నాయకులను నేరస్తులని సిబిఐ ప్రత్యేక వ్యవస్థలు తెలుపు తున్నాయన్నారు. ప్రజా వ్యతిరేక విధానాలను అవలం భిస్తున్న వైకాపా పార్టీ బంగాళాఖాతంలో కలిసి పోవడం ఖాయమన్నారు. వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీదే అధికారం అని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్ర మంలో తెలుగుదేశం పార్టీ నాయకులు డైమండ్ ఇర్ఫాన్, బాబ్‌జాన్, రాజశేఖర్‌బాబు, రాజేంద్రనాయుడు, నర్సరీ లక్ష్మిపతి నాయుడు, కౌన్సిలర్ ఆల్ఫా ముస్తఫా, తెలుగుదేశం పార్టీ నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన అన్నసత్ర భవనాన్ని ప్రారంభించిన..

**..ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి, ఏపిఐఐసి చైర్మన్ మెట్టు గోవిందరెడ్డి..**

ఘనంగా ఊరేగిస్తున్న రథోత్సవం

అన్నక్షేత్రాన్ని ప్రారంభిస్తున్న దృశ్యం

బొమ్మనహాల్, మే 15 ప్రభాతవార్త

మండల పరిధిలోని ఉంతకల్లు గ్రామంలో వెలిసిన పవిత్ర పుణ్యక్షేత్రమైన శ్రీ రుక్మిణిపాండురంగస్వామి ఆలయ ఆవరణంలో నూతన అన్నసత్రం భవనాన్ని సోమవారం ప్రభుత్వ విప్ కాపు రామ చంద్రా రెడ్డి, ఏపిఐఐసిచైర్మన్ మెట్టు గోవిందరెడ్డి, పాండురం గస్వామి పీఠాధిపతి గోపాల్ మహారాజ్ చేతులు మీదుగా సోమవారం రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వేద పండితుల మంత్రో చ్చార ణలతో కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ భవనం రాబోవు కాలంలో ఎంతో మందికి సహాయంగా ఉంటుందని పీటాధిపతి భక్తులకు తెలిపారు. పలువురి సహాయ సహకారాలు అందించి ఈ భవన నిర్మాణంజ రిగిందని, ఈ కార్యక్రమానికి వచ్చిన భక్తాదులందరూ శ్రీ పండురంగస్వామి కృపకు పాత్రులు కావాలని వారు విజ్ఞప్తి చేశారు. అనంతరం సోమవారం సాయంత్రం 4 గంటలకు స్వామివారి రథోత్సవాన్ని భక్తులు అందంగా అలంకరించి స్వామివారికి పన్నిటి స్నానాలు ఆచరించి, వేద మంత్రాలు, కుంకుమార్చనలు, హక్షమాలు నిర్వహజంచి స్వామివారి మూల విరాట్‌ను 20 అడుగుల రథోత్సవంపై ఆశీ నులను చేసి రంగ రంగరంగ విభల్ అన్న నామం జపిస్తూ గ్రామ పుర వీధు ల గుండా మేళతాలాలు, బాణా సంచాలతో రథోత్సవాన్ని నిర్వహించారు. ఈ రథోత్సవాన్ని తిలకించడానికి కర్ణాటక, హీరేహాల్, బొమ్మనహాళ్, విడప నకల్లు గ్రామాల నుంచి భక్తులు భారీగా తరలి వచ్చి రథోత్సవాన్ని విజయ వంతం చేసినట్లు ఆలయ పెద్దలు హనుమంతరెడ్డి, మెట్టు వెంకటరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమానికి స్థానిక నాయకులు, కార్యకర్తలు, భక్తులు భారీగా పాల్గొన్నారు.

## ప్రజాస్వామ్యాన్ని మంట కలుపుతున్నారు

**- పేదల పక్షాన నిరంతరం ఉద్యమాలే - సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ**

మాట్లాడుతున్న సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ

హాజరైన నాయకులు, కార్యకర్తలు

లేపాక్షి, మే 15 ప్రభాతవార్త

ప్రజల పథకాల ముసుగులో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కోట్లాది రూపాయల ప్రజా ధనాన్ని దోచుకుని ప్రజల చేతికి మాత్రం అరకొర నిధులు కేటాయించి మిగిలిన సొమ్మును చేసి ఆర్థిక లోటు పుట్టించడమే కాకుండా ప్రభుత్వ ఆస్తులను ప్రజల ఆశయాలను తాకట్టు పెట్టి రాజ్యాధికారం ఏలుతున్న అవినీతి రాజ్యం ప్రజాస్వామ్య విలువలను మంట గలుపుతున్నారని ఇలాంటి శక్తులపై నిరంతరం పోరాడి ఉద్యమాలకు సిద్ధం కావాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ పేర్కొన్నారు. సోమవారం లేపాక్షిలో జరిగిన జిల్లా రాజకీయ శిక్షణా తరగతులకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నాయకులు, కార్యకర్తలకు ఆయన దిశ నిర్దేశం చేశారు. ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం రాష్ట్రంలో ఉపాధి లేక ఉపాధి కోసం అరకొర నిధులు కేటాయించిన కేంద్ర ప్రభుత్వ నిధులు కూడా మళ్లించి పేదల కడుపు కొడుతున్నారన్నారు. విద్యావిధానంలో ప్రైవేటు వ్యాపారం తప్ప పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య అందడం లేదన్నారు. వ్యవసాయ రంగాన్ని ఈ ప్రభుత్వాలు జూదాలుగా మార్చి రైతన్నలను భిక్షగాళ్లను చేసిందన్నారు. ఉచితాలను వదిలి రైతులకు నాణ్యమైన విత్తనం ప్రభుత్వ సాయంతో ఎరువులు, వ్యవసాయ పరికరాలు అందేవిధంగా గ్రామస్థాయి నుండి పోరాట స్ఫూర్తితో అలవర్చుకోవాలని సూచించారు. ఈ అధునాత కాలంలో మన రాష్ట్రంలో చిన్నచిన్న పరిశ్రమలు ఏర్పాటు చేసి ఉపాధి కల్పించడంలో కూడా పెట్టుబడి దారుడు రావాలంటే భయపడుతు న్నారన్నారు. మన రాష్ట్రాన్ని కాదని పక్క రాష్ట్రాలకు పరిశ్రమలు పెళ్లిపోతుంటే వాటిని కాపాడుకోవాల్సిన ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందన్నారు. ఆర్థికాభివృద్ధిలో రాష్ట్రం ఆందోళనకరంగా వుందని ఈ భారాన్ని ప్రజలపై రుద్దుతు న్నారన్నారు. ఇప్పటికే పెట్రోల్, డీజి ల్, గ్యాస్, వంటనూనె, నిత్యావసరుకుల ధరలు ఆకాశా న్నింటి అంటించి పేదోని కడుపు కొడుతున ఈ ప్రభుత్వాల తీరు ఎండకట్టి ప్రజల్లో మార్పును తెచ్చి ప్రజాస్వామ్య - బాధ్యత ప్రతి ఒక్క సిపిఐ కార్యకర్తలపై వుందని ఆయన తెలిపారు.

**సాగు, తాగునీటికి హంద్రీనీవే శరణ్యం - జిల్లా కార్యదర్శి వేమయ్యయాదవ్**

శ్రీసత్యసాయి జిల్లాలో ఎన్నో మం డలాల్లో తాగు, సాగునీటి కోసం గ్రామీణ ప్రాంతాల నుండి పట్టణాల వరకు ప్రజలు, రైతులు ఇబ్బందులు పడుతున్నారని సమస్య తీరాలంటే హంద్రీనీవా శరణ్యం అని వేమయ్యయాదవ్ పేర్కొన్నారు. హంద్రీనీవా కాలువలపై నిర్లక్ష్యం చేయడమే కాకుండా వున్న జలాలను కూడా కరువు ప్రాంతాలకు పంపడంలో కూడా దుర్మార్గపు ఆలోచనలు చేస్తున్నారని ఆయన పేర్కొ న్నారు. ఈ కార్య క్రమంలో మండల కార్యదర్శి శివప్ప, పట్టణ కార్యదర్శి కనిశెట్టిపల్లి వినోద్, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్‌రెడ్డి, గోవిం దరెడ్డి, నారాయణరెడ్డి, గౌతమకుమార్, బాలచంద్ర, రాజేంద్ర, వెంకటేష్, మధు, ఆంజనేయులు, శ్రీరాములు, కదిరప్ప, కుళ్లాయప్ప, రమణ, బాబు, కళాకారులు పినీ కుళ్లాయప్ప, ఆంజనేయులు, పుల్లయ్య, ప్రసాద్, సిపిఐ నాయకులు పాల్గొన్నారు.

## దృఢ సంకల్పంతో రాష్ట్రాభివృద్ధి...ఎమ్మెల్యే కాపు

గడప గడపలో మైనార్టీ కార్యకర్తతో ఎమ్మెల్యే కాపు

డి.హిరేహాళ్ మే 15 ప్రభాతవార్త

రాష్ట్రముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రాభివృద్ధి కోసం దృఢ సంకల్పంతో ముందుకెళ్తు ప్రజాభిధరణ పొందుతున్నారని ఇదిచూసి ప్రతిపక్ష పార్టీలు ఓర్వలేక వృథా ప్రేలాపనలు పేలుతున్నారని రాయదుర్గం ఎమ్మెల్యే, ప్రభుత్వవిప్ కాపు రామచంద్రారెడ్డి విమర్శనాస్త్రాలు సంధించారు. ఆయన సోమవారం మండల వైకాపా కన్వీనర్ వన్నూరుస్వామితో కలసి చెర్లోపల్లి గ్రామంలో సర్ప ంచి పరమేశ్వరప్ప ఆధ్వర్యంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలో ఇంటింటికి వెళ్ళి ప్రభుత్వం చెసిన అభివృద్ధి, అర్హులైన లబ్దిదారులకు అందించిన సంక్షేమ పథకాలను వివరించి ప్రధాన ప్రతిపక్షం తెలుగుదేశం నాయకులు ప్రజలకు మంచిచేసే ప్రభుత్వం, సిఎంపైన విషం కక్కుతూ చేస్తున్న విమర్శలకు తగినబుద్ధి చెప్పాలని గడప గడపకు కార్యక్రమంలో ఎమ్మెల్యే కాపు ప్రజలకు వివరించారు. మీ అభివృద్ధి కోసం, మీ పిల్లల భవిషత్తు కోసం అహర్నిశలు శ్రమిస్తున్న సిఎం అండగా నిలిచి తమపై బురద జల్లుతున్న ప్రతిపక్షం తెదేపాను వచ్చే ఎన్నికల్లో బంగాళఖాతంలో ముంచాలని ఆయన ప్రజలకు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఐ.రంగడుయాదవ్, సిబ్బంది, కార్యదర్శి కృష్ణయ్య, సిబ్బంది, మార్కెట్‌యార్డ్ చైర్మెన్ భోజరాజు నాయక్, మండల సచివాలయ కన్వీనర్ రాళ్ళ తిమ్మారెడ్డి, సర్పంచిలు శ్రీనివాసులురెడ్డి, మల్లికార్జున, హనుమంతొండ్లి, వైకాపా నాయకులు తొండ వెంకటేశులు అంగడి గోవిందు, వెంటేశ్, జయరాం, బసవరాజు, గన్నిగౌడు, తిమ్మనగౌడు, రవి, రామన్న, చంద్ర, బసప్ప, వలంటీర్లు పాల్గొన్నారు.

## విజృంభిస్తున్న భానుడు.. అధికమైన వడగాల్పులు

**- భానుడి ప్రతాపం, వడగాల్పులకు విలవిలలాడుతున్న ప్రజలు - వడదెబ్బపై జాగ్రత్తలు పాటించకపోతే ప్రాణాలకు ప్రమాదమే..? - ప్రభుత్వ ఆయూష్ సీనియర్ వైధ్యాధికారి డాక్టర్ నల్లపాటి తిరుపతినాయుడు.**

డాక్టర్ తిరుపతినాయుడు.

పామిడి, మే 15 ప్రభాతవార్త

విజృంభిస్తున్న భానుడి ప్రతాపం.. అధికమైన వడగాల్పులకు ప్రజలు విలవిలలాడుతున్నారు. వేసవికాలం భానుడి తాపానికి ముఖ్యంగా చిన్న పిల్లలు, వృద్దులు, ఉపాది కూలీలు వడదెబ్బకు గురవుతున్నారు. మార్చి నుండి ఎండ తీవ్రత పెరిగిందని మరి కొద్దిరోజుల పాటు ఉష్ణోత్రగ పెరిగి పోయి వడగాల్పులు వీస్తాయని ప్రజలు వడదెబ్బపై జాగ్రత్తలు పాటించకపోతే ప్రాణాలకు ముప్పువాటిల్లే ప్రమాదముందని తెలియజేస్తూ వడదెబ్బ లక్షణాలు.. నివార ణకు చికిత్స.. తీసుకోవాల్సిన జాగ్రత్తలు.. ఇతరత్ర అంశాలపై ప్రభు త్వ ఆయూష్ సీనియర్ వైధ్యాధికారి డాక్టర్ నల్లపాటి తిరుపతి నాయుడు సోమవారం 'ప్రభాతవార్త' ద్వార ప్రజలకు వివరించారు.

**వడదెబ్బ సోకటానికి కారణాలు** – ఎండలో పని చేయటం, ఎక్కువగా తిరగటం, నీరు తక్కువగా తీసుకోవటం, మత్తు పానీయాలు అధికంగా సేవించటం కారణంగా శరీరంలో నీటి నిష్పత్తి తగ్గిపోయి శరీర ఉష్ణోగ్రత పెరిగి మెదడు మీద ప్రభావం చూపించి మెదడులో ఉష్ణోగ్రత నియంత్రించే కేంద్రమైన 'హైపోథెలామస్' దెబ్బతిని వడదెబ్బకు గురవుతారన్నారు. ఎండ, వేడి వాతావరణంలో ఎక్కువగా పనిచేసినప్పుడు చెమట అధికమవ్వటం కారణంగా శరీరంలో నీరు లవణాలు తగ్గిపోయి డీహైడ్రేషన్‌కు గురై వడదెబ్బ వస్తుందని తెలిపారు. వేసవికాలంలో వేడి వాతావరణం ద్వార కళ్ళు, అనేక అనారోగ్య సమస్యలు ఉత్పన్నమవుతాని, శరీర ఉష్ణోగ్రత 37-40 డిగ్రీల మద్య ఉంటుందని దీంతో శరీరం, శరీర ఉష్ణోగ్రతపై పట్టు కోల్పోతుందని శరీర వేడిని చల్లార్చుటానికి స్వేదగ్రంధులు ప్రేరేపితమై చెమట అధికంగా ఉత్పత్తి అవుతుందని నీరు లవణాలు ఎక్కువగా బయటకెళ్ళి నీసరం అలసట వస్తుందని తెలియజేశారు.

**వడదెబ్బ లక్షణాలు** – అధిక జ్వరం, తలనొప్పి, తల తిరుగుట, వాంతి అవ్వటం, విపరీతమైన దాహం వేయటం, నీరసం, నాడీ, గుండె వేగంగా కొట్టుకోవటం, చర్మం పొడిగా ఎర్రగా కందిపోవటం, నాలుక ఎండిపోవటం, శ్వాస వేగంగా పీల్చుకోవటం, కండరాలనొప్పి, కండరాలు బిగుసుకుపోవటం, నిద్రలో కలవరింతలు, ఫిట్స్ రావటం, అపస్మారక స్థితి, తీవ్రమైన జ్వరం రావటం ద్వార ప్రధాన అవయవాలైన మెద డు, కాలేయం, మూత్రపిండాలు శాశ్వితంగా దెబ్బతినే అవకాశముందని సరైన జాగ్రత్తలు తీసుకోకపోతే మరణం సంభవిస్తుందని వివ రించారు.

**వడదెబ్బకు గురికాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు** – ఎండలో తిరుగకుండా ఉండటం, రోజుకు కనీసం ఐదు లీటర్ల నీటిని సేవించటం, మజ్జిగ, కొబ్బర నీరు, పండ్ల రసాలు, నిమ్మరసం, చెరకు రసం, గ్లూకోజ్‌నీరు, ఓఆర్ఎస్ ద్రావణం తీసుకోవాలని. తలకు టోపి, గొడు గు, రుమాలు వాడుతూ కళ్ళకు సన్‌గ్లాసు పెట్టుకుని కాళ్ళకు పాదరక్షలు వేసుకోవాలని, తెలుపురంగు పలుచటి కాటన్ వస్త్రాలు ధరించాలన్నారు.

**వడదెబ్బకు చికిత్స** – వడదెబ్బకు గురైన వారిని నీడ ఉన్నటువంటి చల్లని ప్రాంతానికి తీసుకెళ్ళి శరీరానికి గాలి తగిలేలా ఆరుబయట పడుకోబెట్టి చల్లని నీటిలో ముంచిన తడి గుడ్డతో శరీరంలో ఉష్ణోగ్రత తగ్గుముఖం పట్టేవరకు శరీరాన్ని తూడుస్తూ కాచి చల్లార్చిన నీటిలో ఓఆర్ఎస్ పౌడర్‌ను కలిపి తాగించాలని. ప్రతిఒక్కరూ ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకూ ప్రయాణాలు చేయకూడదని ఒకవేళ తప్పనిసరి అనుకుంటే తలకు, ముఖానికి ఎండ తగలకుండా టోపి, గొడుగు లాంటివి ధరించి ప్రయాణించాలని తెలియజేస్తూ వేసవిలో మసాల, ఫాస్టుఫుడ్ లాంటివి వీలైనంత వరకూ తగ్గించి ఎక్కువగా ద్రవపదార్థాలు తీసుకోవాలన్నారు. చిన్నారులను ఎండలో తిప్పకుండా చూడాలని, తప్పనిసరి పరిస్థితుల్లో బయటకు వెళ్ళాలని అనుకున్నప్పుడు తలపై టోపి మెత్తడి దుస్తులు కప్పుకుని బయటకు వెళ్ళాలన్నారు. వడదెబ్బకు హోమియో వైద్యం శ్రీరామరక్ష అని హోమియోలో చక్కటి మందులు ఉన్నాయని తెలియజేస్తూ ముందస్తు నివారణగా బెల్లడోనా, గ్లోనైన్, నూట్రమూర్, ఆకోనైట్ మందులను సంబందిత వైద్యాధికారుల సూచన మేరకు వాడాలని ప్రభుత్వ ఆయూష్ సీనియర్ వైధ్యాధికారి డాక్టర్ నల్లపాటి తిరుపతినాయుడు వెల్లడించారు.

## మీడియా కోఆర్డినేటర్ వెంకటరాముడిని అభినందించిన రారా లోకేష్

నారా లోకేష్‌తో మీడియా కోఆర్డినేటర్ వెంకటరాముడు

అనంతపురం,
మే 15 ప్రభాతవార్త బ్యూరో

యువగళం పాదయాత్ర 100 రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువ గళం మీడియా కోఆర్డినేటర్ బివి.వెంకట రాము డుని అభినం దించారు. వంద రోజులుగా తన వెంట ఉంటూ సమాచారాన్ని ప్రజలకు చేర్చడంలో కీలక పాత్ర పోషిస్తు న్నందుకు కృతజ్ఞతలు తెలిపారు. మరో 300 రోజులు సాగే యాత్రలో ఇదే స్ఫూర్తితో పని చేయాలని సూచించారు.

## డిఐజి అమ్మిరెడ్డిని కలిసిన ఎమ్మెల్యే తోపుదుర్తిప్రకాష్‌రెడ్డి

డిఐజి అమ్మిరెడ్డికి పుష్పగుచ్చాలు అందజేస్తున్న తోపుదుర్తిప్రకాష్‌రెడ్డి

అనంతపురం, మే 15 ప్రభాతవార్త బ్యూరో

డిఐజి అమ్మిరెడ్డిని సోమవారం ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి మర్యాద పూర్వకంగా కలిసి పూల బొకే అందజేశారు. అనంతరం వివిధ అంశాలపై చర్చించారు. వీరితోపాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

## బ్యాంకర్ల సమావేశంలో పాల్గొన్న ఎంపి తలారి రంగయ్య

ఎంపి తలారి రంగయ్యకు స్వాగతం పలుకుతున్న యుసిఓ బ్యాంకు సిఎండి

అనంతపురం, మే 15 ప్రభాతవార్త బ్యూరో

కేంద్ర గ్రామీణాభివృద్ధి అండ్ పంచాయితీ రాజ్ శాఖ పార్ల మెంటరీ స్టాండింగ్ కమిటీ ఒరి స్సా రాష్ట్ర పర్యటనలో భాగంగా సోమవారం పూరి జిల్లా కేంద్రం లో ఏర్పాటు చేసిన బ్యాంకర్ల స మావేశంలో భాగంగా కేంద్ర గ్రామీణాభివృద్ధి అండ్ పంచాయి తీ రాజ్‌శాఖ పార్లమెంట రీ స్టాం డింగ్ కమిటీ సభ్యులు అనం తపురం ఎంపి తలారి రంగయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా యుసిఓ బ్యాంకు సిఎండి ఎంపికి శాలువా కప్పి పుష్పగుచ్చంతో స్వాగతం పలికారు.

## తొలిరోజు ప్రశాంతంగా ముగిసిన ఏపిఈ ఎపి సెట్ పరీక్షలు

**- 93.93 శాతం విద్యార్థులు పరీక్షలకు హాజరు**
**- పరీక్ష కేంద్రాలను తనిఖీ చేసిన విసి రంగ జనార్ధన్**

పరీక్ష కేంద్రాలను తనిఖీ చేస్తున్న జెఎన్‌టియు విసి రంగజనార్ధన్

అనంతపురం సిటీ,
మే 15 ప్రభాతవార్త

ఏపిఈ ఎపి సెట్-2023కు తొలిరోజు జరిగిన పరీక్షలు ప్రశాంతంగా జరిగినట్లు విసి రంగ జనార్ధన్ పేర్కొన్నారు. జెఎన్‌టియుఏ ఆధ్వర్యంలో ఎపిఈ ఎపి సెట్-2023 పరీక్షలు విసి రంగ జ నార్ధన్, కన్వీనర్ శోభ బిందువులు పరీక్ష కేంద్రాలను పరిశీలించారు. ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా 46300 మంది విద్యార్థులు హాజరు కాగా 94.82 శాతం హాజరయ్యారు. అదే విధంగా తెలంగాణలో 3624 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా 83.85 శాతం నమోదైంది. రెండు తెలుగు రాష్ట్రాల్లో కలిపి 53,235 మంది పరీక్షలకు రిజిస్ట్రర్ చేసుకోగా 50004మంది హాజరు కాగా 93.39 శాతం హాజరయ్యారు. కాగా అనంత లక్ష్మి ఇంజినీరింగ్ కళాశాల కడప కెఎస్ఆర్ఎన్ కళాశాల, కెఎఆర్ఎం ఇంజినీరింగ్ కళాశాలలో జరుగుతున్న పరీక్షలను విసి రంగ జనార్ధన్ పరిశీలించారు. నిబంధనలు కచ్చితంగా పాటించాలని సూచించారు. పరీక్షల తీరుపై సిబ్బందికి పలు సలహాలు, సూచనలు చేశారు.

## నేను రాయదుర్గం రూపాన్ని మార్చా-నీవు ప్రజలను ఏమార్చావు

**- సెల్ఫీ వీడియోలో కాపుపై కాలవ ఫైర్**

సెల్ఫీ ఛాలెజ్ విడాయో దృశ్యం

రాయదుర్గం,మే 15, ప్రభాతవార్త: రాయదుర్గం ప్రజల పాతికేళ్ల కలను పట్టణ రహదారి విస్తరణ ద్వారా నెరవేర్చామని మాజి మంత్రి కాలవ శ్రీనివాసులు పేర్కొన్నారు.తన 50వారాల సెల్ఫీఛాలెంజ్‌లో భాగంగా టిడిపి హయాంలో నిర్మించిన పట్టణ ప్రధాన రోడ్డు విస్తరణపై ఐదో విడియోను సోమవారం విడుదల చేశారు.రాయదుర్గ పట్ట ణం దాదాపు మూడు దశాబ్దాల నుండి అభివృద్ధికి నోచుకో లెదన్నారు.తాను ఎమ్మెల్యే అయ్యాకా పట్టణ ప్రజల కోరిక మేరకు రూ.13 కోట్లతో రహదారిని విస్తరించామన్నారు.రోడ్డు విస్తరణలో అస్తులు పొగోట్టుకున్న వ్వాపారస్తులతో మూడు దపాలుగా చర్చించామన్నారు.వారు నిండు మనసుతో సహకరిం చారన్నారు.వచ్చే యాబై ఎళ్ల ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకోని ఫ్లై ఓవర్లు,కరెంటు ట్రాన్స్పా ర్మర్లు, ఎల్ ఇడి లైట్లు తదితర సౌకర్యలను కల్పించామ న్నారు. మూడు సార్లు ఎమ్మెల్యేగా గెలచిన కాపు ప్రజలకు గుర్తుండే శాశ్వతమైన పని ఒక్క టైనా చేశాడా అని నిలదీశారు.తాను ఎమ్మెల్యేగా రెండో సారా గెలచి ఉంటే పట్టణ శివార్లలో ఉడేగోళం క్రాస్ నుండి బళ్ళారి రోడ్డు పనులు పూర్తి చేసే వాడినన్నారు. అసమర్థ,దద్దమ్మ ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి హయాంలో పట్టణం ఆనుమ ంతైనా అభివృద్ధి చెందలేదన్నారు.ప్రగతి ఫలాల ను ప్రజలకు అంధిచలేని కాపునకు శాసన సభ్యుడిగా ఉండే అర్హత లేదని ఈ సందర్భంగా కాలవ శ్రీనివాసులు అభిప్రాయపడ్డారు.

## రాష్ట్రంలో పార్టీలకతీతంగా సంక్షేమ ఫలాలు

**- మంత్రి ఉషాశ్రీ చరణ్**

గడప గడపకు కార్యక్రయంలో దృశ్యం

కంబదూరు,మే 15, ప్రభాతవార్త: కంబదూరు మండల పరిధిలోని కొత్త మిద్దెల,దేవేంద్రపురం గ్రామా లలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్ర మాన్ని మంత్రి ఉషాశ్రీ చరణ్ చేపట్టారు.ఈ సందర్భంగా అమే ప్రతి గడప గడపకు తిరిగి వారి సమస్యలు వింటూ వాటిని తక్షణమే సరిష్కరిస్తూ సీఎం వైఎస్ జగన్మో హన్‌రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు గురించి మంత్రి ప్రతి ఇంటికి వెళ్ళి వివరించారు,అనంతరం ఆమె రాష్ట్రంలో పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందిస్తున్న ఏకైక ప్రభుత్వం జగనన్న ప్రభుత్వ మని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ గోవిందు తిమ్మ రాజమ్మ,రాష్ట్ర డైరెక్ట్ బాబు రెడ్డి,వైస్ ఎంపీపీలు తిమ్మారెడ్డి, భీమేష్,సర్పంచ్‌లు లక్ష్మిదే వి, బాబుజీ,మండల కన్వీనర్ బాలరాజు,రాంపురం ముత్యాలు తదితరులు పాల్గొన్నారు.

## రైతు భరోసా కేంద్రాల్లో పోస్టర్లు ప్రదర్శించాలి

**- జిల్లా కలెక్టర్ అరుణ్‌బాబు**

శ్రీ సత్యసాయి, మే 15 ప్రభాతవార్త ప్రతినిధి

జిల్లాలోని అన్ని రైతు భరోసా కేంద్రాల్లో పట్టు పరిశ్రమ శాఖకు సంబంధించిన అన్నీ రకాల పోస్టర్లను ప్రదర్శించాలని జిల్లా కలెక్టర్ అరుణ్‌బాబు సంబంధిత అధికార